Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 158, పేజీలు - 08
బుధవారం, ఆగష్టు 30, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## తెలంగాణ అసెంబ్లీ బరిలో
# ఇండియా కూటమి.?

### - లెఫ్ట్ పార్టీలకు సీట్లు.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో పొత్తులు కూడా కొలిక్కి వస్తున్నాయి. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌తో కలిసిన వాపపక్షాలకు కేసీఆర్ షాక్ ఇచ్చారు. పొత్తు ధర్మం పాటించకుండా లెఫ్ట్ పార్టీలతో చర్చలు జరుపకుండా ఏకపక్షంగా 115 స్థానాలకు టికెట్లు ప్రకటించారు. దీంతో వామపక్షాలు ప్రత్యామ్నాయ మార్గం చూసుకుంటున్నాయి.

**కాంగ్రెస్‌తో చర్చలు**

జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్, మామపక్షాలు ఉన్నాయి. అదే కూటమిని తెలంగాణ ఎన్నికల బరిలో పోటీలో నిలపాలన్న ప్రతిపాదన వామపక్షాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో తమకు కేటాయించే సీట్లపై కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్నారు. ఖమ్మం కొత్తగూడెం, భద్రాచలం, బెల్లంపల్లి, హుస్నాబాద్, మునుగోడు, సీట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ కూడా పొత్తులతో బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతోంది.

**ఇండియా కూటమిగా**

6లో



## కాలుష్యం కోరల్లో
# దేశ రాజధాని

### - 12 ఏండ్ల ఆయుష్షు కోల్పోతున్న నగరవాసులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్యల్లో పర్యావరణ కాలుష్యం ఒకటి. రోజురోజుకు ఈ కాలుష్యం అతిపెద్ద ముప్పుగా మారుతోంది. పర్యావరణ వ్యవస్థలకు అంతరాయం కలిగించే ప్రతికూల మార్పులకు కారణం అవుతుంది. దీని కారణంగా మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తోంది. అదే సమయంలో మానవ జీవన ప్రమాణాలు కూడా దిగజారుతున్నాయి. సరిగ్గా ఇలాంటి పరిస్థితే దేశ రాజధాని నగరం ఢిల్లీ ఎదుర్కొంటుంది. ప్రపంచంలోనే అత్యధిక కాలుష్య నగరంగా

6లో

## పొత్తులపై తేల్చేసిన
# చంద్రబాబు

### - తెలంగాణ, ఏపీల్లో ఎవరెవరితో అంటే.?



**న్యూఢిల్లీ/ అమరావతి (ప్రశ్న న్యూస్)** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఏ పార్టీలతో పొత్తులు పెట్టుకుంటుందన్న అంశంపై చంద్రబాబు స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై స్పందించారు.

**తెలంగాణలో పొత్తులకు సమయం మించిపోయింది**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించారు. బీజేపీతో పొత్తుల అంశంపై పలువురు మీడియా ప్రతినిధులు ప్రశ్నించినప్పుడు సమయం మించిపోయిందని వ్యాఖ్యానించారు. అంటే తెలంగాణలో టీడీపీ ఒంటరిగా పోటీ చేస్తుందని చంద్రబాబు చెప్పకనే చెప్పారు. ఇప్పటికే ఎన్నికల్లో పోటీపై కమిటీ వేశామని ఆ కమిటీ అభ్యర్థుల్ని

6లో

## యూటీ హెూదా
# శాశ్వతం కాదా.?

- ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టులో విచారణ
- కేంద్రపాలిత ప్రాంత హెూదాపై కేంద్రం వివరణ
- గురువారం పూర్తి వివరాలు సమర్పిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో రోజువారీ విచారణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్‌కు కేంద్రపాలిత ప్రాంతం హెూదాపై కేంద్రం కీలక సమాచారం వెల్లడించింది. కేంద్రపాలిత ప్రాంత హెూదా శాశ్వతం కాదని పేర్కొంది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆగస్టు 31న ధర్మాసనం ముందు ఉంచుతామని వెల్లడించింది. మంగళవారం నాటి విచారణ సందర్భంగా జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్రహెూదా పునరుద్ధరించడానికి ఏదైనా కాలపరిమితి ఉందా? అని సీజేఐ

6లో

## ఏపీ పాలకుడికి
# తెలుగు అంటే ఆసక్తి లేదు

### - భాషను ప్రజలే కాపాడుకోవాలి

- గిడుగు వెంకటరామమూర్తికి అంజలి ఘటించిన పవన్ కల్యాణ్
- మాతృభాషకు జీవం పోసిన వ్యక్తి గిడుగు అంటూ కొనియాడిన వైనం
- పాలకుల తీరు మాతృభాషను దూరం చేసే విధంగా ఉందని విమర్శలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఓ ప్రకటన ద్వారా స్పందించారు. తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. మాట్లాడే భాష, రాసే భాష ఒకటి కావాలని తపించి, ఆ దిశగా వ్యావహారిక భాషోద్యమాన్ని నడిపిన గిడుగు వెంకటరామమూర్తి గారిని

6లో

## పార్టీ మార్పుపై రాజాసింగ్
# సంచలన వ్యాఖ్యలు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ లోకి చచ్చినా వెళ్లనన్న ఎమ్మెల్యే
- బీజేపీ టికెట్ ఇవ్వకుంటే కొన్నాళ్లు రాజకీయాలు వదిలేస్తానని వ్యాఖ్య
- హిందూ రాష్ట్రం కోసమే కొట్లాడతానని స్పష్టం చేసిన రాజా సింగ్

6లో



## తెలంగాణలో 10 లక్షల
# బోగస్ ఓట్లు తొలగింపు

### - హైదరాబాద్ చుట్టుపక్కలే 5 లక్షలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో 10 లక్షల బోగస్ ఓటర్లను ఎన్నికల అధికారులు తొలగించారు. ఇందులో సగానికిపైగా గ్రేటర్ హైదరాబాద్, చుట్టుపక్కల నియోజకవర్గాల్లోనే ఉన్నాయి. కుత్బుల్లాపూర్, శేర్లింగంపల్లి, ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో

6లో

# ఉత్తమ్, రేవంత్ రెడ్డి తీవ్ర వాగ్వాదం

### - అభ్యర్థుల ఎంపిక విషయంలో డైలాగ్ వార్

- స్క్రూటినీ చేసేందుకు గాంధీ భవన్‌లో సమావేశమైన ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ
- ఒకే కుటుంబానికి రెండు టిక్కెట్లపె ప్రతిపాదన చేయాలన్న ఉత్తమ్
- ససేమీరా అన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వచ్చే తెలంగాణ ఎన్నికల కోసం అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ ఎన్నికల గురించి గాంధీ భవన్‌లో పీఈసీ తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డిపై టీపీసీసీ

6లో



# ఎన్టీఆర్ నాణెం విక్రయాలు రికార్డు



- హైదరాబాద్ మింట్ కాంపౌండ్లలో విక్రయాలు
- ఒక్క రోజులోనే 12 వేల నాణేలు అమ్మకం
- గతంలో శ్రీకృష్ణ ప్రభుపాద నాణేలు 10 వేలు అమ్మకం
- ఇప్పుడా రికార్డును తిరగరాసిన ఎన్టీఆర్ నాణేలు

6లో

## ప్రచారం కోసం
# భారీగా వాహనాలు.?

### - కొనుగోలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఒకప్పుడు రాజకీయనాయకులు అంబాసిడర్ కారు వాడే వారు. అప్పట్లో ఈ కార్లు అంటే మస్త్ కాయిష్ ఉండేది. ఆ తర్వాత కాలం మారేకొద్ది కొత్త కార్లు వచ్చాయి. ఆ తర్వాత ఇన్నోవాలు ఎక్కువగా వాడే వారు. ఇప్పుడు రాజకీయ నాయకులు ఫార్చునర్ కార్లు ఎక్కువగా వాడుతున్నారు. మూడు నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో అభ్యర్థులు ప్రచారానికి సిద్ధమయ్యారు. ప్రచారం కోసం వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ దూకుడు పెంచింది. 115 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారానికి సిద్ధమయ్యారు. చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎన్నికల ప్రచారానికి దాదాపు డజను పైగా వాహనాలను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. పైసలతో సంబంధం లేకుండా వాహనాలు ఖరీదైనవిగా ఉండేలా చూసుకుంటున్నారు. ఈ క్రమంలోనే కొంత మంది ఎమ్మెల్యేలు ఫార్చునర్లు, ల్యాండ్ క్రూయిజర్, డిఫెండర్

6లో

# చంద్రుడిపై ఆక్సిజన్ ఆనవాళ్లు



### - ఇస్రో సంచలన ప్రకటన

- చంద్రుడిపై కొనసాగుతోన్న చంద్రయాన్-3 పరిశోధన
- దక్షిణ ధ్రువంపై ఆక్సిజన్ గుర్తించిన ప్రజ్ఞాన్ రోవర్
- సిలికాన్, టైటానియమ్, కాల్షియం వంటి మూలకాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చంద్రుడిపై చంద్రయాన్-3 అన్వేషణ కొనసాగుతోంది. జాబిల్లి ఉపరితలంపై ప్రజ్ఞాన్ రోవర్ విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో చంద్రుడిపై ఆక్సిజన్ ఆనవాళ్లను గుర్తించినట్టు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మంగళవారం సంచలన ప్రకటన చేసింది. అంతేకాదు, చంద్రుడిపై పలు ఖనిజాలను ప్రజ్ఞాన్

6లో

# మహబూబాబాద్ నూతన ఎస్పీగా చంద్రమోహన్



**నర్సింహులపేట ఆగస్టు 29 ( తెలంగాణ లీడర్ తెలుగు దినపత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ ఎస్పీగా గుండేటి చంద్రమోహన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్పీగా పని చేస్తున్న శరత్ చంద్ర పవార్ ను తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ కి బదిలీ చేశారు.మంచిర్యాల జిల్లా మందమర్రి కి చెందిన చంద్రమోహన్ 2012 గ్రూప్ 1 అధికారిగా పోలీస్ శాఖలో చేరారు. దేవరకొండ డిఎస్పీగా, కరీంనగర్ ఇంటెలిజెన్స్ డిఎస్పీగా పని చేశారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పనిచేసి ఇటీవలే నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలోని మల్టీ ఏజెన్సీ ఆపరేషన్ సెంటర్ లో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం మహబూబాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ఆ గ్రామంలో ప్రభుత్వ పథకాలన్నీ సర్పంచ్ అనుచరులకేనా

## కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న



**నర్సింహులపేట ఆగస్టు 29 (తెలంగాణ లీడర్ తెలుగు దినపత్రిక ప్రతినిధి) :-** నర్సింహులపెట మండలం రామన్నగూడెం గుండెగాని వెంకన్న మీడియాతో మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అనుచరులకు ఓ న్యాయం లబ్ధిదారులైన గ్రామస్తులకు మరో అన్యాయమా అని ప్రశ్నించారు. ఇటీవల బీసీ బందు ఏ ప్రతిపాదికన ప్రకారం ఎంపిక చేశారు. బీసీ బందు పథకం ఉద్యోగులక, వార్డు మెంబర్లకా, లేక నిరుపేదలకా అని అన్నారు. బీసీ బందు పథకం పై చర్చకు సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలు అసలైన లబ్ధిదారులకు కాకుండా సర్పంచ్ అనుచరులకే వస్తుండడంతో గ్రామంలో అసలైన లబ్ధిదారులు నిరాశకు గురైనరు. కులవృత్తులకు బీసీ బందు పథకం కెసిఆర్ ప్రకటించడంతో ఆనందంతో ఉన్న కులవృత్తుల దారులు ఒక్కసారిగా నిరాశ చెందారు.చేద్దామంటే పని లేక పెట్టుబడికి పైసలు లేక కేసీఆర్ కులవృత్తుల సహాయం కింద లక్ష సాయం ప్రకటించడంతో వారిలో ఒక మనోధైర్యం వచ్చింది కానీ అవి ఒకేసారిగా అర్హులైన వారికి కాకుండా సర్పంచ్ అనుచరులకు రావడంతో కూలవృత్తుల దారులంతా నిరాశ చెందారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని పేదవారికి అందించే పథకాలతో పేదవారి కళ్ళల్లో ఆనందం చూస్తే ఆ నాయకుడు కనపడాలి అది అసలైన నాయకత్వం అంటే కానీ ఈ తెలంగాణ రాష్ట్రంలో రాచరికపు వ్యవస్థ నడుస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుండ గాని వెంకన్న అన్నారు.

# రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నేతలు.



**పెద్ద వంగర ఆగస్టు 29 (తెలంగాణ లీడర్ ప్రతినిధి):** రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ గా వద్దే కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, డాక్టర్. ఎన్ సుధాకర్ రావు నియమితులై స్వగ్రామానికి రావడంతో మంగళవారం మండల బిఆర్ఎస్ నేతలు మార్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలక బిక్షపతి, వార్డ్ నెంబర్ చెరుకు యాకయ్య, విద్యా కమిటీ చైర్మన్ సుంకరి అంజయ్య, మాజీ వార్డ్ నెంబర్ చిలుక భిక్షం, చిలుక వెంకటయ్య, సుంకరి వెంకన్న, జలగం ఎల్లయ్య, ఈదురు వెంకన్న, జలగం జంపయ్య, జలగం యాకయ్య, చెరుకు యాకయ్య, చెరుకు ప్రవీణ్, రాంపాక ఉదయ్ కిరణ్, సోమయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**పెద్ద వంగర అగస్టు 29 (తెలంగాణ లీడర్ ప్రతినిధి):** చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ప్రధానోపాధ్యాయులు అల్లం దాసు బిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని అవుతాపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే మాతృభాషతో పాటు క్రీడల్లో రాణిస్తేనే ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. అలాగే వందే భారత్ యువజన సంఘ ప్రతినిధులు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, రమేష్ కుమార్, శ్రీను, నరసింహారావు, రత్నం, శ్రీనివాస్, సునీతరాణి, సునీత, గోవర్ధన్, సురేష్, రామతార, వందే భారత్ యువజన సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్సిడీ క్రింద ఏడాదికి రూ.108 కోట్లు ఖర్చు చేస్తున్నాం

## పోలేపల్లిలో 1.99 కోట్లతో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

## నేను కూడా రైతాంగం నుండి వచ్చిన వాడినని రైతుల గోస కళ్ళారా చూశాను

## పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**మహబూబాబాద్, ఆగస్టు 29 (తెలంగాణ లీడర్ ప్రతినిధి) :** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో విద్యుత్ సబ్సిడీ క్రింద సంవత్సరానికి 108 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మంగళవారం తొర్రూరు మండలం పోలేపల్లి గ్రామం వద్ద 1.99 కోట్లతో నిర్మించ తలపెట్టిన 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సబ్ స్టేషన్ పరిధి కింద ఉన్న పతేపూర్ బ్రాహ్మణ కొత్తపల్లి పోలేపల్లి మార్టూరు గ్రామాలలో వోల్టేజ్ ఇబ్బందులు తొలుగుతాయని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక సంవత్సరానికి విద్యుత్ బిల్లుల కింద 108 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. ఒక్క పోలేపల్లి లోనే కోటి రూపాయలు బిల్లుల రూపంలో చెల్లిస్తున్నామన్నారు. విద్యుత్తు భారం ప్రజలపై మోపకూడదన్నది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. అంతేకాకుండా ఇంటింటికి త్రాగునీరు అందివ్వాలని ఉద్దేశంతో రూ. 1.50 కోట్లతో మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీరు అందిస్తున్నట్లు తెలియజేశారు. పోలేపల్లి నుండి మదుపల్లి వరకు 4.56 కోట్లతో రహదారి నిర్మిస్తున్నామని సెంట్రల్ లైటింగ్ కు మూడు కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీ కాలనీలో ఐదు లక్షలతో కమ్యూనిటీ హాలు అదేవిధంగా రజకులకు ఐదు లక్షలు, ఖబరస్థాన్ కు మూడు లక్షలు, సాహెబ్ గుడికి మూడు లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. రైతు బంధు కింద 5.50 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నేను కూడా రైతాంగం నుండి వచ్చిన వాడినని రైతుల గోస కళ్ళారా చూశాను అన్నారు. అందుకే ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ ప్రాంతంలో సబ్స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు.



ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు జడ్పిటిసి మంగళ పెల్లి శ్రీనివాస్, ఎంపిపి తూర్పాటి అంజయ్య, పిఎసిఎస్ చైర్మన్ కాకినాడ హరిప్రసాద్, గ్రామ సర్పంచ్ యాకయ్య, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఎస్కే అంకుష్, రైతు సమన్వయ సమితి సభ్యులు కిషోర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి నరేష్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా బాద్యతలు స్వీకరించిన గుండేటి చంద్రమోహన్

## ఎస్పీ శరత్ చంద్రపవార్ కు అధికారులు ఘనంగా వీడ్కోలు

**మహబూబాబాద్, ఆగస్టు 29 (తెలంగాణ లీడర్ ప్రతినిధి) :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా గుండేటి చంద్రమోహన్ మంగళవారం బాద్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ ఎస్పీగా గుండేటి చంద్రమోహన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్పీగా పని చేస్తున్న శరత్ చంద్ర పవార్ ను తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ కి బదిలీ చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన చంద్రమోహన్ 2012 గ్రూప్ 1 అధికారిగా పోలీస్ శాఖలో చేరారు. దేవరకొండ డిఎస్పీగా, కరీంనగర్ ఇంటెలిజెన్స్ డిఎస్పీగా పని చేశారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పనిచేసి ఇటీవలే నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలోని మల్టీ ఏజెన్సీ



ఆపరేషన్ సెంటర్ లో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం మహబూబాబాద్ ఎస్పీగా బాధ్యతలు



స్వీకరించారు. బదిలీపై వెలుతున్న ఎస్పీ శరత్ చంద్రపవార్ కు ఘనంగా వీడ్కోలు పలికారు.

# విధుల పట్ల అంకితభావంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ చంద్రమోహన్

**మహబూబాబాద్, ఆగస్టు 29 (తెలంగాణ లీడర్ ప్రతినిధి) :** మహబూబాబాద్ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీస్, రూరల్ సర్కిల్ ఆఫీస్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్రమోహన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. తదుపరి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ విధుల పట్ల అంకితభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. .డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని



తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల




విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం డిఎస్పీ ఆఫీస్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ, రూరల్ సీఐ రమేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ. రమాకాంత్ , ఎస్.ఐ రామ్ చరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగుల క్యాంప్ ఆఫీస్ ముట్టడి



**లక్షెట్టిపేట ఆగస్టు 29( తెలంగాణ లీడర్ ప్రతినిధి ):-** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 5,300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో కరీంనగర్ ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు మంగళవారం మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ ను ముట్టడించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకోవడంతో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి విద్యార్థులను అడ్డుకున్నారు. దీంతో విద్యార్థి నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగి కొద్ది సేపు తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. పోలీసులు విద్యార్థి నాయకులను చెదరగొట్టి అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో పలువురు విద్యార్థులకు, ఏబీవీపీ నాయకులకు గాయలయ్యాయి.

# భవనం పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



**లక్షెట్టిపేట ఆగస్టు 29, ( తెలంగాణ లీడర్ ప్రతినిధి ):-** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీలో ఉన్న గంధవారి గూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కాలేజీ భవనంపై నుంచి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నట్లు తెలిసింది.ప్రమాదంలో అమ్మాయికి కాళ్లు, పళ్ళు విరగడంతో పాటు తీవ్రంగా గాయాలు అయినట్లు తెలిసింది. ఈ విషయాన్ని బయటకు తెలియకుండా పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది దాచిపెడుతున్నట్లు సమాచారం. విద్యార్థిని భవనంపై నుండి దూకడానికి గల కారణం మాత్రం తెలియరాలేదు. గురుకుల కాలేజీలో సరైన సౌకర్యాలు లేవని, భోజనం సరిగ్గా పెట్టడం లేదని పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇదేమిటని టీచర్లను ప్రశ్నిస్తే విద్యార్థులను వేధింపులకు గురిచేస్తారంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు కాలేజీలోకి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించడానికి వెళ్తే వాళ్లను లోనికి రాకుండా అడ్డుకుంటారని విద్యార్థులు తెలిపారు.

# తెలుగు భాష ప్రాధాన్యతను పెంచిన గిడుగు

## నేడు తెలుగు భాష దినోత్సవం




**లక్షెట్టిపేట ఆగస్టు 29( తెలంగాణ లీడర్ ప్రతినిధి ):-** అమ్మతో కష్టసుఖాలు పంచుకునే భాష ప్రస్తుత కాలంలో బరువైపోతోంది. కొత్త పదాల సృష్టి కరువైపోతోంది. ఒకప్పుడు భాషను నేలకు దించి సాహిత్యాన్ని సామాన్యులకు దగ్గర చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి నేడు. తెలుగు భాష కనుమరువు అవుతూ ఇంగ్లీష్‌బాట పట్టే రోజులు ఉన్నాయి. ఎక్కడ చూసినా తెలుగు కాకుండా ఇంగ్లీష్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో ఏపీ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి బోర్డు కూడా తెలుగులో ఉండాలని ఆదేశాలు జారీ చేశాయి. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే భాష కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఏటా ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. గిడుగు రామ్మూర్తి ఏ ఉద్దేశంతో పోరాటం చేశారో, ఆ ఉద్దేశం మాత్రం నెరవేరడం లేదు. తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.తెలుగు భాష మాతృ భాషను పాఠశాలల్లోనూ సజీవంగా ఉంచేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తోంది. తెలుగు రాష్ట్రాలు తెలుగు భాష కనుమరుగు కాకుండా ఎంతో కృషి చేస్తున్నాయి.ఈ సందర్భంగా వేమన, సుమతీ శతకాలు వంటి పద్యాలు, కవితలు, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, నృత్య పోటీలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందించి విద్యార్థులకు తెలుగు భాషపై మమకారం పెంచే విధంగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

# సంపాదకీయం

## ట్రంప్‌కు వివేక రామస్వామి టెన్షన్...

'భారతీయుల ప్రతిభ ఖండాంతరాలు దాటుతోంది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలకు భారతీయ సంతతి వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నారు. పలు దిగ్గజ మల్టీ నేషనల్ కంపెనీలకు భారతీయులు సిఇఒలుగా వ్యవహరిస్తున్నారు. వచ్చే ఏడాది జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీపడే అభ్యర్థుల కోసం తీవ్ర పోటీ నెలకుంది. మొత్తం ఆ పార్టీ నుంచి 8 మంది పోటీకి సిద్ధమవుతున్నారు. వీరిలో ఇద్దరు భారత సంతతికి చెందిన వ్యక్తులు ఉన్నారు. వీరిలో వ్యాపారవేత్త వివేక్ రామస్వామి దూసుకుపోతున్నారు. గతవారం ఎమెర్సన్ కాలేజీ వద్ద నిర్వహించిన పోలింగ్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తర్వాతి స్థానంలో వివేక్ రామస్వామి నిలిచారు.భారత దేశాన్ని రెండు శతాబ్దాలు పాలించిన బ్రిటన్ లాంటి దేశానికి భారత సంతతికి చెందిన రుషి సునాక్ ప్రధాన మంత్రిగా పని చేస్తున్నారు. భారత సంతతికి చెందిన కమలా హారీస్ ఆ దేశ ఉపాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి భారతీయులు ఉవ్విళ్ళూరుతున్నారు'. వచ్చే ఏడాది అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్య పోటీ కనిపిస్తోంది. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడిగా పోటీ చేసే వారి జాబితాలో పలువురు భారతీయ -అమెరికన్ నేతల పేర్లు కూడా బయటకు వస్తున్నాయి. ట్రంప్‌పై రిపబ్లికన్ పార్టీ తరపున భారతీయ అమెరికన్లు వివేక్ రామస్వామి,నిక్కీ హేలీ, హర్షవర్ధన్ సింగ్ పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం కొన్ని క్రిమినల్ కేసుల్లో చట్టపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ ట్రంప్ నామినేషన్ రేసులో ముందంజలో ఉన్నారు. భారతీయ సంతతికి చెందిన రిపబ్లికన్ నాయకురాలు నిక్కీహేలీ సౌత్ కరోలినాకు రెండు సార్లు గవర్నర్‌గా, ఐక్యరాజ్యసమితిలో అమెరికా మాజీ రాయబారిగా పని చేశారు. వరుసగా మూడో సారి అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న మూడో భారతీయ అమెరికన్ నిక్కీ హేలీ కావడం గమనార్హం. హేలీ తల్లిదండ్రులు అజిత్ సింగ్ రంధవా, రాజ్ కౌర్ రంధవా. వీరు 1960 లో పంజాబ్ నుంచి కెనడాకు, అక్కడి నుంచి అమెరికాకు వలస వచ్చారు. హేలీ 39 సంవత్సరాల వయసులో 2011లో తొలిసారిగా గవర్నర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అమెరికాలో అతి పిన్న వయసులో సౌత్ కరోలినాకు గవర్నర్‌గా పని చేసిన మహిళగా హేలీ చరిత్ర సృష్టించారు.భరత వంశీ హర్షవర్ధన్ సింగ్- ఏరోస్పేస్ ఇంజినీర్. అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో భరత వంశీ హర్షవర్ధన్ సింగ్ కూడా చేరారు. ఏరోస్పేస్ ఇంజినీర్ హర్షవర్ధన్ తన జీవితాంతం రిపబ్లికన్‌గా కొనసాగుతానని ఒక వీడియోలో తెలిపారు. న్యూజెర్సీలో రిపబ్లికన్ పార్టీ సంప్రదాయవాద విభాగాన్ని పునరుద్ధరించడంలో సింగ్ కీలక పాత్ర పోషించారు. గత కొన్నేళ్లుగా చాలా మార్పులు వచ్చాయని సింగ్ ఓ వీడియోను విడుదల చేశారు. ఆ మార్పులను అధిగమించడానికి, అమెరికన్ విలువలను స్థాపించడానికి బలమైన నాయకత్వం అవసరమని, అందుకోసమే తాను అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. 2017, 2021లో న్యూజెర్సీ గవర్నర్ పదవికి, 2018లో ప్రతినిధుల సభకు, 2020లో రిపబ్లికన్ ప్రైమరీలలో సెనేట్‌కు పోటీ చేసినా గెలవలేకపోయారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన మరో వ్యక్తి పోటీకి సై అంటున్నారు. రిపబ్లికన్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఎన్నికల్లో తన పోటీ గురించి అధికారికంగా వెల్లడించారు.ఇప్పటికే భారత సంతతి మహిళ, రిపబ్లికన్ పార్టీ నిక్కీ హేలీ ఎన్నికల్లో పోటీపై తన మనసులో మాటను బయటపెట్టారు. ఆమె తర్వాత ఈ ప్రకటన చేసిన రెండో భారత సంతతి నేత వివేక్. 'అమెరికా ఆదర్శాలను పునరుద్ధరించేందుకు అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి ఒహాయోలో 1985 ఆగస్టు 9న జన్మించారు. ఆయన వయస్సు 37 ఏళ్లు. రామస్వామి తల్లిదండ్రులు కేరళకు చెందినవారు. సోషల్ మీడియాలో తనను తాను క్యాపిటలిస్ట్, సిటిజెన్‌గా రామస్వామి అభివర్ణించుకుంటారు. హార్వర్డ్, యేల్ యూనివర్సిటీల్లో విద్యాభ్యాసం చేశారు. 2014లో రోవాంట్ సైన్సెస్ బయోటెక్ సంస్థను స్థాపించి రామస్వామి పలు వ్యాధులకు ఔషధాలను రూపొందించారు. ఎఫ్‌డిఎ అనుమతితో క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి అందుబాటులోకి తెచ్చారు. లింక్డిన్ ప్రొఫైల్ ప్రకారం గత ఏడాది ఆయన స్ట్రైవ్ అసెట్ మేనేజ్‌మెంట్‌ను స్థాపించారు. దీని ద్వారా అమెరికన్ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తోన్న కీలక సంస్థల్లోని పౌరుల గొంతుకను వినిపించేందుకు కృషి చేస్తున్నారు.2016లో ఫోర్బ్ గణాంకాల ప్రకారం ఆయన ఆస్తుల విలువ 600 మిలియన్ డాలర్లు. దీంతో 40 ఏళ్లలోపు వయసున్న సంపన్నుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. నిక్కీహేలీ, ట్రంప్‌తో పాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డెసాంటిస్, ట్రంప్ హయాంలో ఉపాధ్యక్షుడిగా పని చేసిన మైక్ పెన్స్ తదితరులు రిపబ్లిక్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి రేసులో ఉండనున్నారు. తాజాగా ఆ జాబితాలో వివేక్ రామస్వామి చేరారు. వచ్చే ఏడాది జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల కోసం రిపబ్లికన్ పార్టీ తరపున పోటీపడే అభ్యర్థుల్లో భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త వివేక్ రామస్వామి దూసుకుపోతున్నారు. ర్యాలీలు, ఫండ్ రైజింగ్, డిబేట్‌లను నిర్వహిస్తూ మద్దతు కూడగడుతున్నారు. తాజాగా ఎమెర్సన్ కాలేజీ వద్ద నిర్వహించిన పోలింగ్‌లో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 56% ఓట్లతో మొదటి స్థానంలో నిలవగా, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థులుగా నిలిచిన దేశాంటిస్, రామస్వామిలు 10% చొప్పున సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. రామస్వామి మద్దతుదారుల్లో అత్యధికులు (దాదాపు సగం మంది) ఆయనకే ఓటు వేస్తామని గట్టిగా చెబుతుండగా, దేశాంటిస్ మద్దతుదారుల్లో మాత్రం తడబాటు కనిపిస్తోంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ ఓటర్లు, 35 ఏళ్ల లోపు వయసున్న వారి మద్దతు కూడగట్టడంలో వివేక్ రామస్వామి పురోగతి సాధిస్తున్నట్టు ఎమర్సన్ కాలేజ్ పోలింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్పెన్సర్ కింబల్ పేర్కొన్నారు. ట్రంప్ మొదటి స్థానంలో కొనసాగుతున్నప్పటికీ ఆయనపై ఉన్న కేసుల దృష్ట్యా రెండో స్థానంలో దూసుకుపోతున్న రామస్వామికే ఎక్కువగా అవకాశాలు కనిపిస్తున్నాయి. డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్‌పై పోటీలో నిలిచే అవకాశం ఆయనకే ఉంటుందని భావిస్తున్నారు. సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ, హర్షవర్ధన్ సింగ్‌లతో సహా వివేక్ రామస్వామి వచ్చే వారం మొదటి రిపబ్లికన్ ప్రైమరీ డిబేట్‌లో పాల్గొనే అవకాశాలు స్పష్టంగా వున్నాయి. ముఖ్యంగా ఈ డిబేట్‌కు హాజరు కాకూడదని ట్రంప్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

80% కంటే ఎక్కువ మంది రిపబ్లికన్ ప్రైమరీ ఓటర్లు తాము చర్చను చూడాలనుకుంటున్నామని చెప్పారు. తన రాజకీయ ప్రచారం 'న్యూ అమెరికన్ డ్రీమ్' పై రామస్వామి దృష్టి సారించారు. ఇదే సమయంలో టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ సైతం రామస్వామికి మద్దతు ప్రకటించారు. ఆయనను చాలా సమర్థవంతమైన అభ్యర్థిగా అభివర్ణించారు.

# ఆయుర్వేద వైద్యం ఆరోగ్యానికి ఎంతో మేలు

**-వనమూలిక వైద్యులు పండిట్ శ్రీనివాస్ గురూజీ - ఆయుర్వేదాన్ని బతికిద్దాం.. ఆరోగ్యంగా జీవిద్దాం**

**- ప్రతి ఇంట్లో ఒకరు ఆయుర్వేదం నేర్చుకోవాలి, కుటుంబం ఆరోగ్యంగా జీవించాలి**

(ఆర్ కె- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)

భారతీయ వైద్యవిధానాలలో ఆయుర్వేద వైద్య విధానం ఒకటి. ఇది దాదాపు 4000 సంవత్సరాల పూర్వపు ఆయుర్వేదవైద్య విధానం.ఆయుర్వేద వైద్యం ఆరోగ్యానికి ఎంతో మేలని ప్రముఖ ఆయుర్వేద ఔషధ వనమూలికల వైద్యులు పండిట్ శ్రీనివాస్ గురూజీ అన్నారు. ఆయన ఆయుర్వేద ఔషధ వనమూలిక వైద్య సేవలను గురించి ఆయన వైద్య సేవలను పలువురు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా పండిట్ శ్రీనివాస్ గురూజీమాట్లాడుతూ వనమూలిక వైద్యం ఎంతో విశిష్టతతో కూడినదని పురాతన కాలం నుండి మానవాళికి ఉపయోగపడే ఆయుర్వేద వైద్య విధానం గూర్చి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ తో రోజు రోజుకు వాతావరణం వేడెక్కి భూమిపై జీవరాశి మనుగడకే సవాలుగా మారిందన్నారు. మనిషి స్వార్థానికి కలుపు మొక్కల నివారణ మందులు వాడుతూ, అడవులను విచక్షారహితంగా నరికి వేయడంతో ఎంతో విలువైన ఔషధ మొక్కలు అంతరించి పోయాయన్నారు. మానవ మనుగడకు అవసరమయ్యే వనమూలికా ఔషధ మొక్కలు నాటి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి భావి తరాలకు ప్రాణ వాయువును అందించాలన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఇలాంటి వైద్యాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని మహానగరంలో, పల్లెల్లో ,పట్టణాల్లో, కూడా ఈక్యాంప్ లు నిర్వహించాలని కోరారు.ఆయుర్వేద వైద్యంలో అనేక చికిత్స పద్ధతులైన నాడీ పరీక్ష, శాస్త్ర చికిత్స, రస వైద్యం, ఆవిరి చికిత్స, యోగ, ముద్ర, ప్రాణాయామం వంటి 99 రకాలు పద్ధతులు ఉన్నాయని తెలిపారు. నేటికి ఇవి సిద్ధ వైద్యులకు మార్గదర్శకం అవుతున్నాయని ఈ వైద్య విధానంలో సూత్రాలు, సిద్ధాంతాలు ఆయుర్వేద వైద్యంతో సారూప్యతను కలిగి ఉంటాయి. అలాగే ఆహారం, మందుల సేకరణ, మందుల తయారీ, మందుల నిర్ధారణ వంటివి సైతం ఆ వైద్య విధానం ద్వారా ఎన్నో జబ్బులు నయమవుతున్నాయని అన్నారు. శరీరంలో వ్యాధికి విశ్వంలోని ఐదు ప్రాథమిక అంశాలైన భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం వంటివి కూడా కారణమవుతాయని ఆయుర్వేద వైద్యం తెలియజేస్తుంది అని అన్నారు.ఆయుర్వేదం అత్యంత శాస్త్రీయ వైద్య శాస్త్రం. మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుకునే చికిత్స ఆయుర్వేద వైద్య విధానం ద్వారా చేసే చికిత్స అద్భుత వైద్యంగా వందల సంవత్సరాల క్రితం నిరూపిత మైందని ఈ వైద్యంలో అనుసరిస్తున్న చికిత్స పద్ధతులు మన పూ ర్వీకులు ఎప్పుడో కొన్ని వేల సంవత్సరాల క్రితం భారతావనిలో నే అనుసరించారని చరిత్ర చెపుతోంది అని ఆయుర్వేద సంస్కృత పదం దీనిని ఇతర సాహిత్యం లోకి అనువదించి నప్పుడు సుదీర్ఘ కాలం పాటు జీవించేందుకు కావల్సిన జ్ఞానం, ఆయుర్వేద నిర్వచనం ప్రచారం ఆయుర్వేదం అంటే ఆయుష్షు ను పెంచుతుంది అని ఆయన అన్నారు. ఆరోగ్యంగా ఉంటుంది, రోగాన్ని మూలాల నుండి నిరోదిస్తుంది అని ఆయన అన్నారు.ఆయుర్వేద మూలికలు, సుగంధ ద్రవ్యాలు ఆరోగ్యం, ఆరోగ్యానికి సంపూర్ణ విధానంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అని శ్రీనివాస్ గురూజీ అన్నారు. ఆయుర్వేదం అనేది భారతదేశం నుండి వచ్చిన సాంప్రదాయ ఔషధం, ఇది శరీరం, మనస్సు, ఆత్మ యొక్క ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుందని సంపూర్ణ విధానం జీవనశైలి మార్పులు, ఆహారం, వ్యాయామం మిళితం చేస్తుంది అని అన్నారు. అనారోగ్యానికి కారణమైన అంశాలను పురాణ ఆయుర్వేద వైద్యులు రోగి నాడిని చూసి, మూత్రం, విరోచనం, కళ్లు, నాలుక పరీక్షించడం ద్వారా గ్రహిస్తారు. అలాగే రోగి మాట్లాడే విధానం, రోగికున్న వాసన, రుచి, స్పర్శ వంటి వాటి గురించి అడిగి తెలుసుకోవడం ద్వారా రోగాన్ని గుర్తించి నయం చేసేవారని అన్నారు.అలాగే రోగి శరీరం రంగును, జీర్ణక్రియ స్థితి వంటివాటిని తెలుసుకొని రోగాన్ని కనిపెట్టడం ఈ విధానంలో ఉందని చెప్పారు. అలాగే రోగి మూత్రములోని రంగు, రుచి, వాసన, చిక్కదనం ద్వారా రోగాన్ని అధ్యయనం చేసే విధానాన్ని కూడా ఆయుర్వేద మూలికల వల్ల సాధ్యమన్నారు.కరోనా సమయంలో గుర్తింపుఈ




ఆయుర్వేదసిద్ధ వైద్యంలో రసఔషధాలు చాలా ప్రాముఖ్యత వహించాయి. అనేక అలివిగాని అతి తీవ్రమైన అనారోగ్యాలకు ఈ రస ఔషధాలు అద్భుతంగా పనిచేస్తాయని ఆయన తెలిపారు.అంతేకాకుండా మొక్కల వేర్లు, బెరడులు, ఆకులు, రత్నాలు, పశు ఉత్పత్తులతో కూడిన ఆయుర్వేద వనమూలికల ద్వారా ఎన్నో రోగాలు నయం చేయవచ్చని అన్నారు. ఈ ఆయుర్వేద వైద్యం భారత్,శ్రీలంక, సింగపూర్, మలేషియా, చైనా, తైవాన్ వంటి దేశాలలో సైతం విశేష ఆదరణ కలిగి ఉందన్నారు.ఈ సిద్ధ వైద్యంతో తయారు చేసిన మందులు కరోనా సమయంలో అనేక కరోనా కేసులను తగ్గించడంతో కేంద్ర ప్రభుత్వం దీనిని గుర్తించింది. ఈ గుర్తింపు ద్వారా సిద్ధ వైద్యం అమోఘమైన ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇలాంటి అద్భుతమైన ప్రకృతి వైద్య విధానానికి మన ప్రభుత్వాలు తోడ్పాటుతో పాటు ప్రాచుర్యం కల్పిస్తే ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని ఋషులు ప్రసాదిత వైద్యం ప్రజలకు చేరువవుతుంది పండిత్ శ్రీనివాస్ గురూజీ తెలిపారు.

# సౌరాష్ట్రే సోమనాథంచ..







పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో ఉంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి దర్శనమిస్తూ అభయమిస్తున్నారు. అనేక దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్షేత్రమిది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథక్షేత్రంగా పేరొందింది.

**చంద్రునికి శాపవిముక్తి కలిగించిన శివుడు :** దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రునికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా ఉన్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదుచేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాపమిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీమణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

**ఆదిలో స్వర్ణాలయం :** చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన పరమానందభరితుడై బంగారంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణానురుడు వెండితో ఆలయాన్ని నిర్మించగా, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వరుడు ఇలా పేర్కొంటాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదేశాల్లో మాత్రం మరింత ప్రభావవంతంగా ఉంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువై ఉన్నాడు. అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది.

**ఉక్కుమనిషి సంకల్పంతో పునర్‌నిర్మాణం :** సోమనాథక్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండయాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడైన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయంలోనే ఆలయంనుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. ఢిల్లీ పాలకుడైన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం. యుగయుగాలుగా భక్తుల కోసం కొలువైవున్న సోమనాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.

**సౌరాష్ట్రే సోమనాథంచ...** ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రంఆలయ సమీపంలోని ఇతర మందిరాలుక్రీ.శ. 1782లో మహాభక్తురాలైన అహల్యాబాయ్ హోల్కర్ మరో ఆలయాన్ని సమీపంలో నిర్మించింది. క్షేత్రంలో నిరాటంకంగా పూజలు చేసుందుకు ఆలయాన్ని నిర్మించారు. శ్రీకపర్ధి వినాయక మందిరం, హనుమాన్ మందిరాలను వీక్షించవచ్చు. అరేబియా సముద్రం సమీపంలోనే వుండటంతో సూర్యాస్తమయాన్ని వీక్షించేందుకు వల్లబ్‌ఘాట్ అనే ప్రదేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ ఘాట్ నుంచి సూర్యాస్తమయం చూడటం భక్తులకు చిరస్మరణీయ అనుభూతిని కలిగిస్తుంది.**ఎలా చేరుకోవాలి :** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌కు ఆలయం 412 కి.మీ. దూరంలో వుంది.డయ్యు విమానాశ్రయంనుంచి 90 కి.మీ.దూరం. అక్కడ నుంచి ప్రైవేటు వాహనాల ద్వారా సోమనాథ్ చేరుకోవచ్చు. సమీప రైల్వేస్టేషన్ వెరవెల్ 5 కి.మీ.దూరంలో వుంది.

# దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

## బిజెపి దళిత మోర్చా డిమాండ్



మంథని( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలో దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలో దగా జరిగిందని బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షుడు బూడిద రాజు ఆరోపించారు. మంగళవారం ఎమ్మార్వో కార్యాలయం ముందు బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని, టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని మాత్రమే ఎంపిక చేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రకటించిన జాబితాను పూర్తిగా రద్దుచేసి మళ్లీ నిజమైన, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అలాగే స్వచ్ఛమైన, సమర్థవంతమైన పాలన రావాలంటే బీజేపీ తరఫున అసెంబ్లీ బరిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడుతున్న చంద్రుపట్ల సునీల్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా మండల అధ్యక్షుడు బూడిద రాజు, ప్రధాన కార్యదర్శి కాజీపేట సంతోష్, బిజెపి మండల కార్యదర్శి జనగామ సంతు, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆరే ఓదెలు,బిజెపి పార్టీ టౌన్ అధ్యక్షుడు బూడిద తిరుపతి బిజెపి సీనియర్ నాయకులు కోరబోయిన మల్లికార్జున్ వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివరహాస్వామిని దర్శించుకున్న జెడ్పీ చైర్మన్ పుట్ట

## ఘనస్వాగతం పలికిన ఆలయ కమిటి సభ్యులు



మంథని( ప్రశ్న న్యూస్ ) కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన ఆదివరహాస్వామిని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ దర్శించారు. ఆదివరహస్వామి జయంతి ఉత్సవాల్లో బాగంగా ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయంలో ప్రారంభమైన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్బంగా ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ కమిటి సభ్యులు బారీ పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా చేపట్టిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ భూవరహస్వామి కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కు ఆశీర్వాదం అందజేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతోసుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు.

# మంథని పోలీస్ ల ఆధ్వర్యంలో

## ట్రైబల్ కళాశాల విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీపై అవగాహన సదస్సు

### పోలీస్ అధికారులకి రాఖీలు కట్టిన విద్యార్థినిలు



మంథని( ప్రశ్న న్యూస్ ) రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్., (డిఐజి ) ఆదేశాల మేరకు మహిళల రక్షణ, భద్రతకి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,అది మా బాధ్యత అని భరోసా కల్పిస్తూ పోలీసు ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల భద్రత - పోలీసుల బాధ్యత అనే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకి విద్యార్థినిలు రాఖి లు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ట్రైబల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మేడం, ఎస్ ఐ. రాణి సిబ్బంది పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి

# ఎల్లవేళల కృషి చేస్తా-ప్రభుత్వ గాంధీ

### - రూ.64.50 లక్షల తో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జయభరత్ నగర్,బృందావన్ కాలనీ, నాగార్జున హెూమ్స్ లో రూ. 64.50 లక్షల అంచనావ్యయంతో చెపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్య మంత్రి కెసిఆర్, మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా హైదర్ నగర్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు,ఏరియా కమిటీ మెంబర్లు,ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్

# అధ్యక్షుడిగా సౌందర్ రాజన్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు సౌందర్య రాజన్ ను ఆ పార్టీ శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి చేతుల మీదుగా సోమవారం నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా సౌందర్య రాజన్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్,రాష్ట్ర ఇంచార్జి దివేది,రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి,జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీహరి గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా తన శక్తి వంచన లేకున్న కృషి చేస్తానన్నారు. పార్టీకి లోకి యువతను ఆకర్షించి రానున్న ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# గద్దర్ కు ఘన నివాళులు అర్పించిన కళాకారులు

### అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసిన గద్దర్

### జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు



మంథని ( ప్రశ్న న్యూస్) ప్రజా చైతన్యం కోసం కళాకారులు ఆలపించే పాటలో ఓటును చూపించాల్సిన అవసరం నేటి సమాజంలో ఉందని బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని డివిజన్ కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ప్రజా యుద్దనౌక గద్దర్ సంతాప సభలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బానిసత్వం, ఆకలి తీర్చడం కోసం తుపాకి పట్టి అడవులకు పోయారని, అడవుల్లోని ఉంటూ ప్రజల్లో చైతన్యంతీసుకురావడానికి పోరాటం చేశారన్నారు. సమాజాన్ని మేల్కొల్పానే ఆలోచనతో జననాట్యమండలిని స్థాపించి ఆటాపాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు గద్దర్ ఎంతో ప్రయత్నం చేశారని, కానీ చివరి సమయంలో తన ఆలోచనలు మార్చుకున్నా

# తూప్రాన్ మాస్టర్ మైండ్ కళాశాల

# గుర్తింపు రద్దు చేయాలి

### ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

### విద్యార్థుల నుంచి అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రిన్సిపాల్

### జిల్లా డిఐఈఓ కి వినతి పత్రం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఐఈఓ కు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ వినతి పత్రం సమర్పించి ఈ విషయమై వారు మాట్లాడుతూ. తూప్రాన్ పట్టణ కేంద్రంలో ఉన్న మాస్టర్ మైం డ్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా అడ్మిషన్ పేరుతో ఒక్కో విద్యార్థి దగ్గర 25వేల నుంచి 30000 వరకు ఫీజు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల చదువు పూర్తయి సర్టిఫికెట్ల కోసం వచ్చిన విద్యార్థుల నుంచి 5000 తీసుకుంటున్నారని ఇదే విషయాన్ని ప్రిన్సిపాల్ ని విద్యార్థులు అడుగుతే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని బెదిరింపులకు గురిచేస్తుందని కనీస మౌలిక వసతులు లేకుండా ల్యాబ్లు కేటాయించకుండా కళాశాల నడిపిస్తున్నారని ఫీజులు కడతానే కళాశాలకు రావాలని లేకపోతే ఇంటి దగ్గరనే పనులు చేసుకొండి విధంగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్ గౌడ్స్ కి కేటాయించాలి

### టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ గౌడ్స్ కి కేటాయించాలని గాంధి భవన్ లో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే,ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి,తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు శ్రీ రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తెలంగాణలో బీసీలకు తగినన్ని సీట్లు కేటాయించాలని అందులో గౌడ సంఘ సామాజిక వర్గం బలమైన వర్గం కనుక వారికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ నుండి గౌడ సంఘ బీసీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ కి టికెట్ ఇవ్వాలని కోరారు. సుమారు 5 లక్షల ఓట్లు గౌడ సామాజిక వర్గం ఓట్లు ఉన్నాయి అని తెల్పినారు. వారికి సానుకూలంగా స్పందించనారుఅన్ని తెల్పినారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్ భాస్కర్ గౌడ్ అంజనేయులు గౌడ్ రాంచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక మాతా అభిషేకం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం అమ్మను నమ్ముకుంటే అన్నీ సుఖాలే కలుగుతాయని చౌరి గారి మన్మంజుల సాయిరామ్, మేఘమాల నాగభూషణం దంపతులు అన్నారు. రేణుకా మాతా ఆశీస్సులతో ప్రజలందరిని చల్లగా చూడాలని కోరారు. దంపతులు మాతాను వేడుకున్నట్టు తెలిపారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవం అనంతరం 39 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చౌరిగారి మన్మంజుల సాయిరామ్, మేఘమాల నాగభూషణం దంపతులు ఎల్లమ్మ అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గణేష్ రెడ్డి,సాయి కృష్ణ ,ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ చెన్నయ్య ,ముత్యం ప్రవీణ్, అశోక్ గుప్తా , బాలయ్య,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్ ,కిరణ్ గౌడ్,దుర్గ ప్రసాద్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,పాపగౌడ్,యాదగౌడ్,రితిన్ ,యమునమ్మ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన

### ఎమ్మెల్యే మదన్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి ,వారి కుటుంబ సభ్యులు సుహాసిన్ రెడ్డి , ఘన నివాళులు అర్పించారు. అదే విధంగా నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మధన్ రెడ్డి మాట్లాడుతూ "కీర్తి శేషులు"చిలుముల విఠల్ రెడ్డి కుమారుడు అయిన చిలుముల కిషన్ రెడ్డి రాజకీయపరంగా ముందుండి నడిపించిన వ్యక్తి ఆయన ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తు ఉండేవారని. ఇవాళ కిషన్ రెడ్డి మా మధ్య లేకపోవడం మాకు చాలా బాధాకరం అని మదన్ రెడ్డి చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి వర్ధంతిలో భాగంగా. బీ ఆర్ ఎస్ నాయకులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ , మెదక్ జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్ , నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్ గౌడ్ , శివ్వంపేట మండలం పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి , ప్రముఖ సంఘ సేవకులు శివ్వంపేట మండల బీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న

# ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) పాపన్న పేట శ్రీ ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు అంతకుముందు వారికీ ఆలయ ఈఓ సారా శ్రీనివాస్ మరియు అర్చకులు పార్థివా శర్మ పూర్ణకుంబంతో ఘనంగా స్వాగతం పలికి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసారు ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ యస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నాం

### - ప్రభుత్వ విప్ గాంధీ

### - గచ్చిబౌలి డివిజన్ లో రూ.1.5 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గాంధీ.



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించేందుకు పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వ విప్, శేరలింగంపల్లి శాసనసభ్యులు హరికెపూడి గాంధీ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్లోని పలు ప్రాంతాల్లో రూపాయల కోటి 50 లక్షలు అంచనాలతో చేపట్టబోయే ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో పలు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపనపల్లి వీకర్ సెక్షన్ కాలనీ, ఖాజాగూడ వికర్ సెక్షన్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమన్నారు. మౌలిక వసతులకు పెద్దపీట వేస్తుంది అన్ని రకాల వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈఆర్ఐసి ఏఈ చందు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు రాజు నాయక్, చిన్నం రాజు ముదిరాజ్,సురేష్ గౌడ్,మంత్రి ప్రగాఢ సత్యనారాయణ, జంగయ్య యాదవ్,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ, సఫారీనగర్ లో న్యూబ్లూమ్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ "గిడుగు రామమూర్తి వంటి మహనీయులు తెలుగువారు కావడం తెలుగుజాతికి గర్వకారణమని,వారి చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు.తెలుగు వాడుక భాషా ఉద్యమానికి పితామహుడని,వారి ఉద్యమ ఫలితంగానే మనం ఈనాడు వాడుక భాషలో విద్యను అభ్యసించ గలుగుతున్నామని తెలిపారు.ఆయన బహుభాషలను నేర్చుకున్నారనీ, అంతేకాకుండా తెలుగులో మొదటి భాషా శాస్త్రకారుడని తెలిపారు.చరిత్ర పట్ల బహు ఆశక్తి కలిగినవారని,ఎన్నో శాసనాలను పరిష్కరించారని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాదు విశ్వవిద్యాలయం,తెలుగుశాఖ ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి ప్రసంగిస్తూ 'కళాప్రపూర్ణ గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు సమాజం తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకోవటం ఆనవాయితని గిడుగు రామమూర్తి పంతులు తమ జీవితకాలంలో సగం రోజులు తెలుగు వాడుక భాషను గౌరవించాల్సిన అవసరాన్ని చారిత్రక, సాంఘిక కోణాలలో పరిశీలించి వివరించారని పేర్కొన్నారు. తెలుగు అంటే కేవలం కావ్యభాషను నేర్చుకోవటంకోసం కాదని,అది ఒక సామాజిక అవసరం అని ఘోషించి చెప్పారు.అన్ని రంగాలలో తెలుగుభాషను వినియోగించాలనుకునే ఆధునికయుగంలో తెలుగుభాష అంటే కావ్యాలను చదవటంకోసం అనే అర్థం పోవాలని పదేపదే తమ ఉపన్యాసాలలో ఉద్భోధించారు.శాస్త్ర సాంకేతిక రంగాలలోనూ సామాజిక, మానవీయ రంగాలలోనూ భాష అవసరాలు రకరకాలుగా మారుతాయని ఆనాడే ఆయన గుర్తించారన్నారు.మారుతున్న సమాజానికి అవసరమైన భావజాలాన్ని సమకూర్చుకోవటానికి ఆధునిక వ్యావహారిక భాషను ప్రమాణీకరించుకుంటూ ముందుకు పోవాలన్న సూచనలు ఎన్నో చేశారని గుర్తు చేశారు.విద్యార్థులు మాతృభాషను అలవోకగా ప్రయోగించగల నేర్పు కలిగి ఉండాలే కానీ, ఆంగ్ల విద్యను నేర్చినట్లు కష్టపడి నేర్చుకోవలసిన అవసరం ఉండరాదన్నది వారి వాదన అని అన్నారు.



భావ సౌందర్యాన్ని తమంత తాముగా అర్థం చేసుకోవాలి, తిరిగి అంతే సౌందర్యవంతంగా సమాధానాన్ని తమంత తాముగా చెప్పగలగాలని,ఆ విధమైన నేర్పును నేర్వటం అభ్యసనంలో లేని వేళ ఆ విద్య అర్థం లేనిది అవుతుందని గిడుగు రామమూర్తి ఆవేదనన్నారు.అందుకనే ఆయన ఆంగ్లేయులు అమలుపరచిన విద్యావిధానంలో గ్రాంధిక భాష కన్నా వాడుక భాష అవసరం ఎక్కువ అని గుర్తించారు. ఎంతో సులభంగా అర్థం కావలసిన,అర్థం కాదగిన విషయాలను, కనిష్టంగానూ గరిష్టంగానూ క్లిష్టం చేసి వారి వాదనను పెడద్రోవ పట్టించి ఉద్యమానికి ప్రక్క దారిపట్టించిన పెద్దలు ఎందరో ఉన్నారనన్నారు.అయినా సన్మార్గగాముల విజయం ఎప్పుడూ ఒకడుగు దూరంలో ఉన్నా లెక్కచేయకుండా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా అందుకోసం ప్రయత్నం మానుకోరని,ఇందుకు నిదర్శనం గిడుగు రామమూర్తి పంతులు అన్నారు. రాత్రింబవళు ఆరోగ్యం చూసుకోకుండా నిరంతరం భాషాధ్యయనం చేసిన నిత్య కృషీవలుడు,తెలుగుకు తొలి భాషా శాస్త్రవేత్త గిడుగు రామమూర్తే అని పేర్కొన్నారు. తెలుగు భాష ఉద్యమానికి 1907వ సంవత్సరము పునాది అయితే, ఆయన తుది శ్వాస 1940 వరకు నిర్విరామంగా 33 సంవత్సరాల పాటుగా వ్యావహారిక భాషావాదం కోసం తన జీవితాన్ని,ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని వివరించారు. తెలుగువారిగా తెలుగును నిలబెట్టుకోవడం మన జన్మహక్కు కాబట్టి నిర్విరామంగా తెలుగును శోధించి,ఆధునిక అవసరాలకు తగినట్లుగా మనభాషను మనం ఎదిగించాలి అని విద్యార్థులకు సూచనలుచేశారు.తెలుగు భాషకు ఒక సులభ ఒరవడిని అందించిన వారు గిడుగు రామ్మూర్తి స్పష్టం చేశారు. ఇంతకుముందు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న పలువురని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుల సంరక్షణకు ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**

**- నూతన 108 అంబులెన్స్ ను జెండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ గాంధీ**





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ కై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడిగాంధీ అన్నారు. అందులో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన అంబులెన్స్(108) సర్వీస్ లో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా వైద్యాధికారి వేంకటేశ్వర రావు, డిప్యూటీ డిఎంహెచ్వో సృజన లతో కలిసి మంగళవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్,పెద్ద మనసుతో నవజాత శిశువుల ( పుట్టినప్పటి నుండి 40 రోజుల) సంరక్షణ కై అత్యవసర చికిత్స కై అత్యాధునిక వసతులతో,మెరుగైన సౌకర్యాలతో,ఆక్సిజన్,ఇంక్యుబేటర్ తో కూడిన అంబులెన్స్ సర్వీస్ లు ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు.రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేసి,రంగారెడ్డి జిల్లాలో మన కొండాపూర్ లోని జిల్లా ఆసుపత్రికి కేటాయించడం జరిగిందన్నారు. ఈ అంబులెన్స్ లో ఆక్సిజన్ , ఇంక్యుబేటర్ అన్ని వసతులతో సౌకర్యంగా ఉంటుందని,పసి పిల్లలకు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రి నుండి నిలోఫర్, నిమ్స్ ఆసుపత్రులకు తరలించడం కోసం ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నేటి నుండి ఈ అంబులెన్స్ ఉచిత సేవలు అందుబాటులో కి వస్తాయని,మన ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మూర్తి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉట్ల కృష్ణ,జంగం గౌడ్,చాంద్ పాషా,రమేష్ పటేల్,బలరాం యాదవ్,తిరుపతి రెడ్డి, ప్రసాద్, క్రాంతి,తిరుపతి,తిరుపతి యాదవ్,రజినీకాంత్,గణపతి, యాదగిరి గౌడ్,బసవయ్య, రమేష్,గిరి,రూపరెడ్డి,రవి శంకర్,మంగ,గపూర్, తదితరులు పాల్గొన్నారు .

# రంగంపేట గ్రామంలో క్రీడోత్సవ కార్యక్రమంలో పాల్గొని..!!

**2కె రన్ ను జెండా ఊపి ప్రారంభించిన**

**గెలుపొందిన విద్యార్థులకు**

**బహుమతులు అందజేసి...!!!**

**నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి..!!**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ధ్యాన్ చందు జన్మదిన పురస్కరించుకొని టూకే రన్ ను కొల్చారం మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు సంతోష్ రావు ఆధ్వర్యంలో ప్రాథమికపాఠశాలలోఉపాధ్యాయులతో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి హాజరై టూకే రన్నను జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్ చందు 1928,1932.1936. జరిగిన ఒలంపిక్ క్రీడల్లో పాల్గొని భారతదేశానికి హాకీలో స్వర్ణ పతాకం తేవడంలో విశేషంగా కృషి చేశారు స్వయంకృషితో కష్టపడిన ధ్యాన్ చందు ఇటు క్రీడల్లో అటు సైన్యంలో సేవలను అందించి హాకీ క్రీడకు గుర్తింపు తీసుకొచ్చి ఘనత ధ్యాన్ చందు అని నర్సాపూర్ శాసనసభ్యులు తెలిపారు , ధ్యాన్ చందు ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు యువకులు క్రీడల్లో మరణించాలని సూచించారు తెలంగాణ ప్రభుత్వం గ్రామాల నుండి క్రీడాలను తయారు చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామాలలో క్రీడమైదానం ఏర్పాటు చేశామని వారు తెలిపారు, ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రతిరోజు పిల్లలు అరగంట పాటు క్రీడలు వ్యాయామంపై దృష్టి పెట్టాలన్నారు

**మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావును అభినందించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి**





కొల్చారం మండలం యువజన అధ్యక్షుడు సంతోష్ రావుని నర్సాపూర్ శాసనసభ్యులు చిలుమల మదన్ రెడ్డి అభిమానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యాన్ చందు జన్మదిన పుష్కరించుకొని విద్యార్థులకు తన వంతున సహాయ సహకారాలు అందించి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి పాఠశాల విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన కిట్టులను విద్యార్థులకు అందజేసినందుకు కొల్చారం మండలం యువజన అధ్యక్షుడు సంతోష్ రావును అభినందించి శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించిన నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ నేను కూడా ఇదే పాఠశాలలో చదువుకొని ఒక ఉన్నత స్థానానికి ఎదిగి మరియు అదే పాఠశాలలో నా వంతు సహాయ సహకారాలు విద్యార్థులకు ఎల్లవేళలా సేవ చేస్తానని వారు తెలిపారు

**అమ్మవారిని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి**

పాపన్న పేట శ్రీ ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అంతకుముందు వారికీ ఆలయ ఈఓ సారా శ్రీనివాస్ మరియు అర్చకులు పార్థివా శర్మ పూర్ణకుంబంతో ఘనంగా స్వాగతం పలికి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమం లో నర్సాపూర్ బిఆర్ యస్ నాయకులు కొల్చారం మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌర్ శంకర్, కౌడిపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్, ఎంపీపీల జిల్లా ఫోరం కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా, శివంపేట మండల కోశాధికారి బండారి గంగాధర్, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, జిల్లా యువజన నాయకుడు పైతర రవితేజ రెడ్డి, కొల్చారం మండలం యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, జడ్పిటిసి మేఘమాల సంతోష్ ఎంపీపీ మంజుల కాశీనాథ్ వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు గోదావరి వెంకట రాములు , గడ్డమీది నాగరాణి నర్సింలు , ఉమా రాజా గౌడ్ ఇందిరా ప్రియదర్శిని సందీప్, బండి సుజాత రమేష్, మాధవి శ్రీశైలం, రమేష్, ఝాన్సీ యాదగిరి, ఎంపిటిసిలు రాజా గౌడ్ , ఆదాము ఏడుపాయల డైరెక్టర్లు కొమ్ముల యాదవ్ , బాగా రెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు కొమ్ముల సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ రవీందర్, ఘనపూర్ సొసైటీ డైరెక్టర్ సోమ నర్సింలు, యువజన నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ గాంధీని సన్మానించిన అంజయ్య నగర్ సగర సంఘం

**- రాబోయే ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు గాంధీకి సగర సంఘం.**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రాబోయే ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు గాంధీకేనని అంజయ్య నగర్ సగర సంఘం నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షుడు నరసింహ సాగర్ ఆధ్వర్యంలో కలిసి వెళ్లి తమ మద్దతును తెలియజేస్తూ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మొదటి లిస్టులోనే ఎమ్మెల్యే గాంధీ పేరును ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు,కార్యకర్తలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయోద్యమం వల్లనే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ భావనలు

**-ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) భారత జాతీయోద్యమ సాహిత్యాన్ని స్వాతంత్ర్యానికి పూర్వం,తర్వాత వచ్చిన సాహిత్యంగా విభజించు కోవచ్చునని,స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం వంటి నూతన భావనలతో పాటు భౌగోళిక ప్రాంతాల సరిహద్దులు లేని విశ్వైకభావన వంటి భావనలు, జాతీయోద్యమ సాహిత్యం వల్ల ఏర్పడ్డాయని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తెలిపారు. సాహిత్య అకాడమీ,న్యూఢిల్లీ భాషా,సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో జాతీయోద్యమంలో తెలుగు సాహిత్యం పాత్ర అనే అంశంపై రవీంద్ర భారతి మినీహాల్, హైదరాబాద్ లో జరుగుతున్న రెండు రోజుల సదస్సులో మంగళవారం తొలి సమావేశంలో హెచ్ సియు, తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పాల్గొని ' జాతీయోద్యమ సాహిత్యం కొత్త భావనలు' అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమ ప్రభావం వల్ల ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తున్న కొత్త భావనలను నాలుగు విధాలుగా వర్గీకరించుకోవచ్చని ఆవాటిని విశ్లేషించారు. రాచరికం,నిరంకుశ,విధానాలు చవిచూసిన ప్రజలు యూరప్ లో వచ్చిన అనేక పురాణాలు, ముఖ్యంగా ఫ్రెంచ్ విప్లవం వల్ల స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి కొత్త భావనలు జాతీయ ఉద్యమంలో కనిపించాయన్నారు.వీటిని భారతీయ కవులు, తెలుగు కవులు ముఖ్యంగా బంతించంద్ర చటర్జీ, రవీంద్రనాథ్ ఠాగూర్, గరిమెళ్ళ సత్యనారాయణ, చిలకమర్తి, కుసుమ ధర్మన్న జాషువా అంటి వాళ్ళందరూ జాతీయోద్యమస్ఫూర్తితో స్వాతంత్ర్య ఆకాంక్షను వ్యక్తీకరించే కవిత్వాన్ని రాసారని ఆయన సోదాహరణంగా వివరించారు. అంతకుముందు తొలి సమావేశానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య ఎస్. వి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, డా.నాగసూరి వేణుగోపాల్ పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో సాహిత్య అకాడమీ ఢిల్లీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, తెలుగు సలహా మండలి కన్వీనర్ ఆచార్య సి. మృణాళిని,వాడ్రేవు చిన వీరభద్రుడు, డా.మామిడి హరికృష్ణ ,డా.కోయి కోటేశ్వరరావు, డా దోరవేటి పి.చెన్నయ్య, డా.రఘుశ్రీ, డా.నాశేశ్వరం శంకర్, డా.లావణ్య, డా.దేవేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# యావర్ రోడ్డు విస్తరణపై ఇక రాజకీయాలు చెల్లవ్

**రాజకీయ అస్త్రంగా వాడేందుకు ప్రతిపక్షాల కుట్రలు**

**యావర్ రోడ్డు విస్తరణకు పత్యేక జీవో జారిచేసిన సర్కార్**

**జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**


GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT

ARVIND KUMAR
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

FORWARDED :: BY :: ORDER//
SECTION OFFICER

జగిత్యాల(ప్రశ్న న్యూస్) దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉంటూ వస్తున్న యావర్ రోడ్డు విస్తరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మీడియాకు జీవో ప్రతిని విడుదల చేశారు. హైదరాబాద్ వంటి నగరాల్లోనే ఈ తరహా జీవోతో నష్టపోతున్న ఇంటి యజమానులకు ఒక లక్షకు అదనంగా మరో మూడు లక్షల రూపాయల నష్టపరిహారం అందిస్తారన్నారు. ఈ ప్రత్యేక జీవో ను కేవలం జగిత్యాల పట్టణానికే ప్రభుత్వం జారీ చేసిందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు.కొత్త బస్టాండ్ నుంచి ధర్మపురి రోడ్డు వరకు రోడ్డు విస్తరణలో నష్టపోయే ఇంటి యజమానులకు న్యాయం జరుగుతుందని ఎమెల్యే పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో యావర్ రోడ్డు విస్తరణలో 284 ప్రయివేటు భవనాలు ఉన్నా వీరందరికి మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తే రోడ్డు విస్తరణకు వారంతా సిద్ధంగా ఉన్నారన్నారు. టి.డి.ఆర్ పద్ధతిలో నష్టపోతున్న ఇంటి యజమానులకు సర్టిఫికెట్లు జారీ చేస్తారని అలాగే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు 284 ప్రైవేటు భవనాల పూర్తి వివరాలను వైబ్ సైట్ లో అప్లోడ్ చేస్తారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ జీవో ద్వారా యావర్ రోడ్డు విస్తరణ పనులకు ఆటంకాలు తొలిగి పోయాయని అన్నారు. ఈ జీవో జారికి కృషిచేసిన మంత్రి కేటీఆర్, ప్రణాళిక సంఘం సభ్యులు వినోదకుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేన పార్టీ ఆర్థిక సాయం

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవల్లో భాగంగా మంగళవారం వైద్య ఖర్చులకోసం జనసేన నాయకులు ఓ యువతికి ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ మాట్లాడుతూ జనసేన కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు పలు సామజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామానికి చెందిన తేజస్విని వైద్యఖర్చుల కోసం శ్రీరామ్ మనోహర్, యస్వంత్ కుమార్ ల సహకారంతో 10 వేలు అందచేయడం జరిగిందన్నారు.

దాతలు సహకరించి తేజస్వినికి ని ఆర్థిక సాయం అందచేయాలని కోరారు. అనంతరం చిల్లకూరు మండల ప్రధాన కార్యదర్శి, నాయకులు మనోజ్ కుమార్, కార్తీక్, సుధీర్ లు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలో జనసైనికులు ముందు ఉంటామని, పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ నెల 1 న చింతవరంలో జరిగే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి సేవా సంఘం అధ్యక్షులు మా బాషా, జనసేన నాయకులు శ్రీనాథ్, అవినాష్,వంశీ, మహేష్, ప్రభాకర్ లు ఉన్నారు.



## తెలంగాణ అసెంబ్లీ బరిలో ఇండియా కూటమి.?

ఇండియా కూటమిగా తెలంగాణ ఎన్నికల్లో పోటీచేస్తే.. యూపీఏ ఇండియా గా మారిన తర్వాత ఎదర్కొనే తొలి ఎన్నికలు తెలంగాణవే అవుతాయి. ఈమేరకు పొత్తులు కొలిక్కి రావాల్సిన అవసరం ఉంది. వామపక్షాలు కూడా ఎక్కువ సీట్లు డిమాండ్ చేయడం లేదు. బీఆర్ఎస్, బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం తెలిపారు.

### సీట్ల కేటయింపుపైనే ట్విస్ట్

అయితే వామపక్షాలు అడుగుతున్న సీట్లలో కాంగ్రెస్‌లోనూ బలమైన అభ్యర్థులే ఉన్నారు. ఇప్పటికే వారు ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. హుస్నాబాద్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రభాకర్ పోటీకి దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగూడెం, ఖమ్మం, భద్రాచలం, బెల్లంపల్లి, మునుగోడులోనూ పలువురు నేతలు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వామపక్షాలకు సీట్ల కేటాయింపు అంశంపై సందిగ్ధం నెలకొంది. టీపీసీసీ సొంత పార్టీ నేతలను సర్దిచెబుతుందా.. లేక వేరేస్థానాలు సూచిస్తుందా.. అనిది తెలియడం లేదు. వేరేస్థానాలు సూచిస్తే. అందుకు లెఫ్ట్ పార్టీలు అంగీకరిస్తాయా అన్నది అనుమానమే. అన్నీ అనుకున్నట్లు జరిగితే పొత్తు కుదిరితే ఇండియా కూటమిగానే బరిలోకి దిగాలని కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు భావిస్తున్నాయి. ఇక్కడ సక్సెస్ అయితే దాని ఫలితం 2024లో లోక్‌సభ ఎన్నికలపైనా ఉంటుంది అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## కాలుష్యం కోరల్లో దేశ రాజధాని

ఢిల్లీ మారిందని, ఈ నగరవాసుల ఆయుష్ ప్రమాణం కూడా గణనీయంగా తగ్గిపోతుందని తాజా గణాంకాలు వెల్లడించాయి. చికాగో విశ్వవిద్యాలయంలోని ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ సంచలన విషయాలు వెల్లడించింది. తాజా అధ్యయనంలో ఢిల్లీ ప్రపంచంలోనే అత్యంత కలుషిత నగరంగా అవతరించిందనీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన సగటు ఆరోగ్య స్థాయి కన్నా ఎక్కువ స్థాయిలో కాలుష్యం ఉన్నట్లు వెల్లడించింది. ఈ కారణంగా ఈ నగరంలో నివసిస్తున్న ప్రజల ఆయుష్షు 11.9 సంవత్సరాలు (12 ఏళ్లు) తగ్గిపోనున్నట్లు పేర్కొంది.భారతదేశంలోని 1.3 బిలియన్ల ప్రజలందరూ వార్షిక సగటు కాలుష్య స్థాయిలు (పిఎం 2.5) డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాన్ని మించి ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారు. దేశంలోని జాతీయ వాయు నాణ్యత ప్రమాణం 40 కంటే కాలుష్య స్థాయిలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 67.4 శాతం తీవ్ర కాలుష్య పరిస్థితులెదుర్కొంటున్నాయని తెలిపింది. పర్టిక్యులేట్ పొల్యూషన్ అనేది ఆయుర్దాయం పరంగా భారతదేశంలో మానవ ఆరోగ్యానికి అతిపెద్ద ముప్పు అనీ, సగటు భారతీయ పౌరుడి ఆయుర్దాయం 5.3 సంవత్సరాలు తగ్గుతుందని తెలిపింది. దీనికి కారణంగా హృదయ సంబంధ రోగుల ఆయుర్దాయం సుమారు 4.5 సంవత్సరాలు తగ్గుతోందని, అయితే పిల్లలు, తల్లి పోషకాహార లోపం వల్ల ఆయుర్దాయం 1.8 సంవత్సరాలు తగ్గుతుందని వెల్లడించింది.పంజాబ్‌లోని పఠాన్‌కోట్ ప్రాంతంలో పార్టికులేట్ పొల్యూషన్ స్థాయి డబ్ల్యూహెచ్‌వో సూచించిన స్థాయి కన్నా ఏడు రెట్లు ఎక్కువగా ఉందనీ, ఒకవేళ కాలుష్య తీవ్రత ఇదే స్థాయిలో కొనసాగితే జీవితకాలం 3.1 సంవత్సరాలు తగ్గనున్నదని రిపోర్టు తెలిపింది. ఢిల్లీ ప్రాంతంలో మిగితా దేశంతో పోలిస్తే సాంద్రత మూడు రెట్లు ఎక్కువగా ఉందని నివేదిక వెల్లడించింది. వాహనాలు, నిర్మాణాలు, వ్యవసాయం వల్ల కూడా కాలుష్యం అధికంగా ఉన్నట్టు గుర్తించింది. కాలుష్య వాయువులను పీల్చడం వల్ల బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, చైనా, నైజీరియా, ఇండోనేషియా దేశీయుల ఆయుర్దాయం ఆరేళ్ల వరకు తగ్గుతోందని అంచనా వేసింది.

## ఏపీ పాలకుడికి తెలుగు అంటే ఆసక్తి లేదు

తెలుగు జాతి ఎన్నడూ మరువకూడదని తెలిపారు. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల భాషలోకి తీసుకువచ్చి మన మాతృ భాషకు జీవం పోసిన వ్యక్తి గిడుగు అని కొనియాడారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకటరామమూర్తి గారికి అంజలి ఘటిస్తున్నానని వివరించారు. "ఆంధ్రప్రదేశ్ పాలకుడికి ఎలాగూ తెలుగు అంటే ఆసక్తి లేదు. కాబట్టి ప్రజలే తెలుగు భాషను కాపాడుకునే బాధ్యతను స్వీకరించాలి. తెలుగు భాష అభివృద్ధి కోసం ఏర్పాటైన ప్రభుత్వ విభాగాల పనితీరును గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. వారు విడుదల చేసే ప్రకటనల్లోనూ, విద్యాశాఖ నుంచి వచ్చే ప్రకటనల్లోనూ ఎన్ని అక్షర దోషాలు ఉంటున్నాయో చూస్తేనే తెలుస్తుంది. అలాంటి వారి నుంచి భాషా వికాసాన్ని ఆశించలేం. వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషుడైన గిడుగు వెంకటరామమూర్తి గారి స్ఫూర్తిని తెలుగు భాషాభిమానులు, అధ్యాపకులు, సాహితీవేత్తలు అందిపుచ్చుకోవాలి. చిన్నారులు ఓనమాలు నేర్చుకునే దశ నుంచే మన మాతృభాషను దూరం చేసే విధంగా ఉన్న పాలకుల తీరు వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి" అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## పార్టీ మార్పుపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రాణం పోయినా తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ లాంటి సెక్యులర్ పార్టీల్లోకి వెళ్లనని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు టికెట్ ఇవ్వకుంటే రాజకీయలు పక్కన పెడతా కానీ ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనని రాజా సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణ హిందూ రాష్ట్రంగా చేయడమే తన లక్ష్యమని రాజా సింగ్ పేర్కొన్నారు. బీజేపీ అధిష్టానం తనకు సానుకూలంగా ఉందని సరైన సమయం చూసి తనపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేస్తారని రాజా సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ ఇవ్వకుంటే రాజకీయాలకు దూరంగా ఉంటానని గ్ అన్నారు.

### బీజేపీ టిక్కెట్ ఇవ్వకపోతే తెలంగాణను హిందూ రాష్ట్రంగా చేసేందుకు ఉద్యమం

బీజేపీ టిక్కెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా లేదా, ఇతర పార్టీల నుంచి పోటీ చేయనని స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్యులర్ పార్టీల్లోకి వెళ్లనని ప్రాణం పోయినా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లో చేరబోనని తేల్చి చెప్పారు. గోషా మహల్ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకటించకపోవడం ఆయన సెటైర్లు వేశారు. ఆ సీటు ఎవరికి కేటాయించాలనేది ఎంఐఎం నిర్ణయిస్తుందని ఎద్దేవా చేశారు.. మజ్లిస్ పార్టీ సూచించిన అభ్యర్థే ఇక్కడ కారు గుర్తుపై పోటీ చేస్తారని తెలిపారు. గోషామహల్ బీఆర్ఎస్ టికెట్ ఎంఐఎం చేతిలో ఉంది. అందుకే పెండింగ్ పెట్టారన్నారు. దారుసలామ్ నుంచి గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థిని ఎంపిక చేస్తారన్నారు.

### జహీరాబాద్ పార్లమెంట్ నుంచి పోటీ చేయాలని హైకామండ్ ఒత్తిడి

గోషామహల్ స్థానాన్ని వదులుకొని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీ చేయాలని రాజాసింగ్‌పై బీజేపీ అధిష్టానం తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. జహీరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీకి ఒప్పుకుంటేనే సస్పెన్షన్ తొలగించే అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటామని అధిష్టానం రాజాసింగ్‌కు సూచించినట్లు తెలుస్తోంది. అందుకే ఆయన సస్పెన్షన్‌పై జాప్యం జరుగుతోందని గుసగుసలు వినపడుతున్నాయి. గోషామహల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున మాజీ మంత్రి, దివంగత ముకేశ్ గౌడ్ కుమారుడు విక్రమ్ గౌడ్‌ను పోటీ చేయాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో గోషామహల్‌ను వదిలిపెట్టాలని రాజాసింగ్‌కు అధిష్టానం సూచించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

### సస్పెన్షన్ పై నిర్ణయం తీసుకోని బీజేపీ హైకమాండ్

అయితే పార్టీ అధిష్టానం డిమాండ్‌కు రాజాసింగ్ అంగీకరించలేదని తాను గోషామహల్ ను వదిలి పెట్టేది లేదని చెబుతున్నారు. గోషామహల్ నియోజకవర్గంలో రాజాసింగ్‌కు మంచి పట్టుంది. మద్దతుదారులు కూడా ఈ నియోజకవర్గాన్ని వదిలి ఎక్కడికి వెళ్లొద్దని ఆయనకు సూచించినట్లు సమాచారం. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున గెలుపొందిన ఏకైక వ్యక్తి రాజాసింగ్ మాత్రమే. అందుకే.. రాజాసింగ్ విషయంలో బీజేపీ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## ప్రచారం కోసం భారీగా వాహనాలు.?

వంటి ఖరీదైన వాహనాలను కొన్నారు. ఒక్కో ఎమ్మెల్యే సుమార్ 10 వాహనాలను కొనుగోలు చేశారు.ఎందుకంటే ప్రచార సమయంలో గ్రామాలు, మండలాల్లో తమ అనుచర బలగంతో కార్లలో వెళ్లి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని వారు ప్లాన్ చేస్తున్నారు. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భరత్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఇప్పటికే లేటెస్ట్ వెర్షన్ కార్లు కొన్నారు. ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాల్లో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లతో ప్రచారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పలు వాహనాలకు ఆర్డర్ ఇచ్చారట. మిగతా వారు కూడా కార్లు కొనడానికి సిద్ధమయ్యారు. కొంత మంది కార్లు అద్దెకు తీసుకోనున్నారని తెలుస్తోంది. కొందరైతే పార్టీ ఫండ్ కోసం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. మిగతా పార్టీల అభ్యర్థులు కూడా ఉన్నంతలో ప్రచారం చేయడానికి కార్లు కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకోవడంతో ఇప్పటికే గ్రామాల్లోని యువకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే వారికి మందు, విందు ఇస్తున్నారు.

## ఎన్టీఆర్ నాణెం విక్రయాలు రికార్డు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహా నటుడు, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ముఖచిత్రంతో రూపొందించిన రూ.100 నాణేలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఆగస్టు 28న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ విశిష్ట నాణేలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు. మంగళవారం హైదరాబాద్ మింట్ కాంపౌండ్ లో ఎన్టీఆర్ నాణేలను అమ్మకానికి పెట్టగా, అదిరిపోయే స్పందన వచ్చింది. సైఫాబాద్ మింట్ కాంపౌండ్ జాయింట్ జనరల్ మేనేజర్ దీనిపై స్పందించారు. 12 వేల కాయిన్స్ ఒక్క రోజులోనే అయిపోయాయని వెల్లడించారు. ఓ వ్యక్తి గౌరవార్థం ముద్రించిన నాణేలు ఈ స్థాయిలో అమ్ముడవడం ఇదే ప్రథమం అని తెలిపారు. శ్రీకృష్ణ ప్రభుపాద పేరిట రూపొందించిన నాణేలు 10 వేలు అమ్ముడయ్యాయని, ఇప్పుడా రికార్డును ఎన్టీఆర్ నాణేలు ఒక్కరోజులోనే తిరగరాశాయని వివరించారు. ఎన్టీఆర్ నాణేలకు లభిస్తున్న డిమాండ్ చూస్తుంటే మరో 20 వేల నాణేలు కూడా సరిపోయేట్టు లేవని జాయింట్ జనరల్ మేనేజర్ అన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే లక్ష నాణేలు అవసరమనిపిస్తోందని తెలిపారు. డిమాండ్ ఉన్నంతవరకు తాము నాణేల విక్రయం కొనసాగిస్తామని, దీనికి పరిమితులు అంటూ ఏవీ లేవని ఆయన స్పష్టం చేశారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌంటర్లు తెరిచి ఉంటాయని వెల్లడించారు.

## చంద్రుడిపై ఆక్సిజన్ ఆనవాళ్లు

రోవర్ గుర్తించినట్టు తెలిపింది. చంద్రుడి ఉపరితలంలోని దక్షిణ ధ్రువంపై మాంగనీస్, టైటానియం, కాల్షియం, సల్ఫర్, క్రోమియం, అల్యూమినియం, సిలికాన్ వంటి మూలకాలను ప్రజ్ఞాన్ రోవర్‌లో అమర్చిన లేజర్ -ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్ మొదటిసారిగా ధ్రువీకరించిందని పేర్కొంది. హైడ్రోజన్ కోసం అన్వేషణ కొనసాగుతోందని వివరించింది. ప్రజ్ఞాన్ రోవర్‌లోని లిబ్స్ పరికరాన్ని బెంగళూరుకు చెందిన ల్యాబొరేటరీ ఫర్ ఎలక్ట్రో-ఆప్టిక్స్ సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. కాగా, చంద్రుడి ఉపరితలానికి సంబంధించి ఇంతవరకు ఎవరికీ తెలియని సమాచారాన్ని ప్రజ్ఞాన్ రోవర్ సేకరిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం ఓ ప్రమాదం నుంచి రోవర్ త్రుటిలో తప్పించుకుంది. ఇస్రో అప్రమత్తం చేయడంతో 4 మీటర్ల లోతైన గుంతలో పడే ముప్పు నుంచి బయటపడింది. భూ కేంద్రం నుంచి అందిన సూచనలతో తన దిశను మార్చుకుని సురక్షిత మార్గంలో ప్రయాణం మొదలుపెట్టింది. దీంతో రోవర్ ప్రయాణం సాఫీగా సాగుతోంది.కాగా, దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ ఉపరితల ఉష్ణోగ్రతలను లెక్కించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఇస్రో పంచుకుంది. 'గ్రాఫ్ చంద్రుని ఉపరితలం/ ఉపరితలం వివిధ లోతులలో ఉష్ణోగ్రత వైవిధ్యాలను వివరిస్తుంది చంద్రయాన్-3 వీటిని నమోదు చేసింది' అని తెలిపింది. జాబిల్లి ఉపరితలంపై 50.5 డిగ్రీల సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రతలుంటే 80 మి.మీల లోతులో మైనస్ 10 డిగ్రీల సెల్సియస్‌గా ఉన్నట్లు విక్రమ్ ల్యాండర్‌లోని పేలోడ్ చాస్టే గుర్తించింది. ల్యాండింగ్ ప్రదేశంలో ఉష్ణోగ్రతలు 20- 30 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉండొచ్చని ఇస్రో శాస్త్రవేత్తలు అంచనా వేశారు. కానీ వాస్తవ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. చంద్రుడి ఇంత వరకూ చల్లనివాడే అనుకున్న అంచనాలు తప్పని తేలింది. చంద్రుడిపై కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగానే ఉన్నట్టు తాజాగా వెల్లడయ్యింది. విక్రమ్ ల్యాండర్‌లోని చాస్టే పేలోడ్ నియంత్రిత పద్ధతిలో చంద్రుడి ఉపరితలం నుంచి 10 సెం.మీ లోతువరకూ చొచ్చుకెళ్లి, ఉష్ణోగ్రతలను నమోదు చేసే సామర్థ్యం ఈ పరికరానికి ఉంది. ఇందుకు 10 సెన్సర్లు ఉన్నాయి. రోవర్ కూడా నెమ్మదిగా కదులుతూ పరిశోధనలు సాగిస్తోంది.

## ఉత్తమ్, రేవంత్ రెడ్డి తీవ్ర వాగ్వాదం

చీఫ్ రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు టికెట్ల విషయంలో ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఒకే కుటుంబానికి రెండు టికెట్ల అంశాన్ని హైకమాండ్ చూసుకుంటుందని రేవంత్ చెప్పగా, పీసీసీ చీఫ్‌గా రేవంతే అధిష్ఠానానికి చెప్పాలని ఉత్తమ్ అన్నారు. ఈ సందర్భంగా రెండుసీట్ల చర్చ ఇప్పుడు ఎందుకు అని ప్రశ్నించారు. ఎవరిని టార్గెట్ చేసి చర్చ చేస్తున్నారంటూ ఉత్తమ్ సీరియస్ అయ్యారు. దీంతో నాకు చెప్పడానికి నువ్వెవరు అంటూ ఆగ్రహంతో రేవంత్ సమావేశం నుంచి వెళ్లిపోయినట్లు తెలిసింది. మరో వైపు బీసీలకు ఎన్ని సీట్లు ఇస్తారో చెప్పాలని వి.హనుమంత రావు అడిగారు. ఏ ప్రాతిపదికన సర్వేలు చేస్తున్నారో చెప్పాలని బలరాం నాయక్ అడిగారు. సమావేశం తర్వాత ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపిక మీద చర్చ జరిగింది. ఇది మొదటి సమావేశం మాత్రమే. ఆ రెండు సీట్ల మీద అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ఎన్ని సీట్లు ఇస్తారో చెప్పాలంటూ రేణుకా చౌదరి నిలదీసినట్లు సమాచారం. మహిళలకు ఎన్ని సీట్లు ఇచ్చేది ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించడంతో పాటు అలాగే, పీఈసీలో ఒక్కో సభ్యుడు ఒక మహిళా అభ్యర్థిని సిఫార్సు చేయాలని అన్నారు. సర్వేలపై మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ సీరియస్ అయ్యారు. సర్వే ఆధారంగా టికెట్లు ఇచ్చేటప్పుడు ఈ ప్రక్రియ ఎందుకని నిలదీశారు. సర్వేలను ఏ ప్రాతిపదికన చేస్తున్నారో చెప్పాలని అన్నారు. కాగా, అభ్యర్థుల విషయంలోఎలాంటిస్పష్టరాకపోవడంతో సెప్టెంబర్ 2న మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

## తెలంగాణలో 10 లక్షల బోగస్ ఓట్లు తొలగింపు

అత్యధికంగా డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి. తెలంగాణలో దాదాపు 10 లక్షల మంది డూప్లికేట్ ఓట్లను తొలగించారు. ఇందులో కుత్బుల్లాపూర్‌లోనే వారిలో 50 వేలు ఉన్నాయి. అలాగే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, కరీంనగర్, నిజామాబాద్ అర్బన్‌లలో అత్యధికంగా నకిలీ ఓటర్లు ఉన్నట్లు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) వెల్లడించింది.తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల ఓటర్ల జాబితా నుంచి పేర్లను మూడు కారణాలతో తొలగించినట్లు చెప్పారు. ఒకే వ్యక్తికి రెండు, అంతకు మించి ఓట్లు ఉండడం, డూప్లికేట్ ఎంట్రీలు, వ్యక్తులు, అధికారులు, రాజకీయ పార్టీల నేతల ద్వారా నివేదించబడిన నమోదులు. ఈ సందర్భాలలో, ఓటర్ల పేరు, బంధువు పేరు, రకం, వయస్సు, లింగం, చిరునామా ఒకేలా ఉంటే ఓటు తొలగింపునకు అవకాశం ఉంటుందన్నారు.అలాగే ఫాం-8 ద్వారా చిరునామా మార్చుకున్నప్పుడు పాత చిరునామాలో ఉన్న పేర్లను తొలగింపు ఉంటుందన్నారు. అలాగే ఓటరు సదరు చిరునామాలో నివసించనట్లు తెలిస్తే ఓటు డిలీట్ అవుతుందన్నారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపుపై విధివిధానాలు పాటించామని సీఈవో తెలిపారు. ఓటర్ల తొలగింపుకు సంబంధించి ఈసీఐ సర్క్యులర్‌ను ఆయన పరిశీలించారు. అలాగే పేర్లు, చిరునామాలలోని మార్పులకు సంబంధించిన సమస్యలపై కూడా సమావేశంలో చర్చించారు. ఓటర్ల జాబితా ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. రాబోయే ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ప్రతి ఫిర్యాదును జిల్లాల ఎన్నికల అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్ రాజ్ ఆదేశించారు. అలాగే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికలను సమర్పించాలని పేర్కొన్నారు. బహదూర్‌పురా, గోషామహల్, నాంపల్లి, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గాల్లో వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి ఈ ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో 18 నుంచి 19 ఏళ్ల వయసు గల వారి ఓట్ల నమోదుపై దృష్టి పెట్టాలన్నారు. 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల సముదాయాన్న, పీడబ్ల్యూడీ ఓటర్లను, ట్రాన్స్‌జెండర్లు, సెక్స్ వర్కర్ల నమోదు వందకు వంద శాతం అయ్యేలా చూడాలని కోరారు. ముఖ్యంగా 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల యువతను ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు వివిధ ప్రచార పద్ధతులను పాటించాలని డీఈఓలు, ఏఆర్ఓలు, ఈఆర్ఓలకు సీఈఓ వికాస్ రాజ్ సమగ్ర సూచనలను జారీ చేశారు. ఓటరు భాగస్వామ్యాన్ని పెంపొందించడంతోపాటు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని మెరుగు పరిచేందుకు మార్గాలు అన్వేషించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. సీఈఓ కార్యాలయం, ఈసీ ద్వారా అందే ఫిర్యాదులను వెంటనే పరిశీలించి వాస్తవ నివేదికలను ఆలస్యం చేయకుండా సీఈవో కార్యాలయానికి పంపాలని డీఈవోలను ఆదేశించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించేందుకు కేంద్రం ఎన్నికల సంఘం రెడీ అవుతోంది. రాజస్థాన్, చత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్ తోపాటు తెలంగాణ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది.

## యూటీ హోదా శాశ్వతం కాదా.?

జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం అడిగిన ప్రశ్నకు కేంద్రం పై విధంగా స్పందించింది.ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రజాస్వామ్యం ఎంతో ముఖ్యమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాష్ట్ర హోదా పునరుద్ధరణ ఎంతో కీలకమన్న ధర్మాసనం ఇందుకు సంబంధించి కేంద్రం వద్ద ఎటువంటి ప్రణాళిక ఉందని ప్రశ్నించింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దీనికి బదులిస్తూ 'జమ్మూ కశ్మీర్‌కు కేంద్ర పాలిత హోదా శాశ్వతం కాదు లడఖ్‌కు సంబంధించినంత వరకు కేంద్రపాలిత ప్రాంత హోదా మరికొంతకాలం కొనసాగే అవకాశం ఉంది' అని తెలియజేశారు. అయితే, ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం ఆగస్టు 31న తెలియజేస్తామని అన్నారు. దీనికి అసోం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్‌లను ఉదాహరణగా చూపారు. దీనిపై రాజ్యాంగ ధర్మాసనం స్పందిస్తూ 'జాతీయ భద్రత అంశం దృష్ట్యా రాష్ట్ర పునర్వవస్థీకరణను అంగీకరిస్తున్నప్పటికీ ప్రజాస్వామ్యం ముఖ్యం సరైన కాలపరిమితితో ప్రస్తుత పరిస్థితికి ముగింపు పలకాల్సిన అవసరం ఉంది ఎప్పటిలోగా వాస్తవిక ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తారో మాకు తెలియజేయాలి' అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దీనిపై ప్రభుత్వ స్పందన ఏంటో తెలియజేయాలని ఎస్జీ తుషార్ మెహతాతోపాటు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణిలకు సుప్రీం ధర్మాసనం సూచించింది. కాగా, జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని కేంద్రం పలు సందర్భాల్లో స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తాజాగా కోర్టుకు తెలిపారు. 'పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాక రాష్ట్ర హోదా పునరుద్ధరణపై పార్లమెంటు వేదికపై ఒక ప్రకటన చేశారు ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఎస్జీ చెప్పారు.

## పొత్తులపై తేల్చేసిన చంద్రబాబు

ఎంపిక చేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఏపీలో పరిస్థితిని బట్టి పొత్తులపై నిర్ణయం

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ పొత్తులు పెట్టుకునే ఆలోచనలో ఉందని చంద్రబాబు చెప్పారు. ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయని సమయానుకూల నిర్ణయం ఉంటుందన్నారు. లోక్‌సభతో పాటే ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో మళ్లీ జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ఏర్పడుతుందని జరుగుతున్న ప్రచారంపై ఆయన పెద్దగా స్పందించలేదు. కానీ పొత్తులతోనే వెళ్తామని పరోక్షంగా చెప్పారు. తెలంగాణలో ఒంటరిపోటీ అన్న ఆయన ఏపీలో మాత్రం పొత్తులపై ఆలోచిస్తున్నామన్నారు. బీజేపీతో అంతర్గతంగా ఏం చర్చిస్తున్నామన్నది మీకు తెలియదని చంద్రబాబు మీడియా ప్రతినిధులతో వ్యాఖ్యానించారు.

### ఏపీలో పెద్ద మైనస్ జగనే

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతి పెద్ద మైనస్ సీఎం జగన్మోహన్ రెడ్డేనని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏపీలో అసలు ప్రజాస్వామ్యమే లేదని ప్రశ్నించిన వారిపై కేసులతో విరుచుకుపడుతున్నారన్నారు. తనపై ఎన్ని కేసులు పెట్టారో తెలుసుకోవడానికి ఆర్టీఐ ద్వారా అప్లయ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. తాను చూడని రాజకీయం లేదని రాజకీయాల్లో జగన్ రెడ్డి ఓ బచ్చా అని చంద్రబాబు వ్యాఖ్యనించారు. జగన్ విధానాలతో తెలంగాణకు, ఏపీకి పొంతన లేకుండా పోయిందన్నారు. ఏపీని ఎలా పునర్మించాలన్నదానిపై తాను ఆలోచిస్తున్నానని తెలిపారు. ప్రత్యేకహోదా ఏపీ ప్రజల సెంటిమెంట్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ – సౌత్ కొరియా, నార్త్ కొరియా మాదిరిగా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రణాళికబద్దంగా అభివృద్ధి చేయాలని భావించానని మూడు రాజధానులు పేరుతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని జగన్ తీరుపై చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. పోలవరం నిర్మాణం ఆగిపోయింది. పోలవరం పూర్తిచేసి నదులను అనుసంధానం చేస్తే ఉత్తమ రాష్ట్రంగా ఏపీ నిలిచేదన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే జగన్ ను గద్దెదించాలన్నారు.

### ఇండియా కూటమికి నాయకుడు లేకపోవడం బీజేపీకి ప్లస్

ఇండియా కూటమి పైనా చంద్రబాబు స్పందించారు. ఇండియా కూటమికి నాయకుడు లేకపోవడం బీజేపీకి కలిసి వచ్చే అంశమని ఇండియా కూటమి ఎలా ముందుకు వెళ్తుందో చూడాల్సి ఉందన్నారు. ఏపీకి ప్రత్యేకహోదా కోసమే తాను ఎన్డీఏ నుంచి బయటకు వచ్చానని స్పష్టం చేశారు. రాజకీయ అనుభవం ఉన్న వారు ఎవరూ మోదీని విమర్శించడం లేదన్నారు. దేశ నిర్మాణంలో భాగం కావాలన్నది తన ఉద్దేశమని అది ఎలా అన్నది కాలమే నిర్ణయిస్తుందన్నారు. మోడీ భారత్ కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని వాజ్ పెయి,మన్మోహన్ సింగ్ అంతగా అంతర్జాతీయ పర్యటనలు చేయలేదన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి



నాగారం (ప్రశ్న న్యూస్) నాగారం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించిన మంత్రి మల్లారెడ్డి నాగారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో 70 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి మల్లారెడ్డి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి కెసిఆర్ ,కేటీఆర్ మున్సిపాలిటీలకు అధిక నిధులు మంజూరు చేసి అభివృధి చేస్తున్నారని ,నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందనీ ఛైర్మెన్, కౌన్సిలర్లు మున్సిపాలిటీ అభివృద్ధికి సైనికుల్లా పని చేస్తున్నారని, మున్సిపాలిటీలోని ప్రతి వార్డు లో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ ఛైర్మెన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్వార్ తిప్పితే ఇక జైలుకే

### - వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



హన్మకొండ (ప్రశ్న న్యూస్) బహిరంగంగా తల్వార్(కత్తి)ను ప్రదర్శించడంతో పాటు ఎలాంటి ప్రదర్శనలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఇటీవల కాలం వరంగల్ కమిషనరేట్ పరిధిలో తల్వార్లు, కత్తుల సంస్కృతి పెరిగిపోవడంతో పాటు, కొంత మంది వ్యక్తులు తల్వార్లు, కత్తులతో యదేచ్ఛగా తిరుగుతూ ఫోటోలకు ఫోజులు ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుండంపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇకపై ఎవరైన వ్యక్తులు పుట్టిన రోజుల వేడుకల సందర్భంగాని లేదా ఇతర కార్యక్రమాల సమయాల్లో తల్వార్లను బహిరంగంగా ఎత్తిచూపడం, వాటిని తిప్పుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు పుట్టినరోజు వేడుకల సందర్భంగా తల్వార్లు లేదా కత్తులతో కేకులను కట్ చేస్తున్నట్లుగా దిగిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియా పోస్టులు చేయడంతో పాటు తల్వార్లు పట్టుకొని వున్న ఫోజులతో దిగిన ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను కూడళ్ళల్లో ఏర్పాటు చేయడం లాంటి చర్యలకు పాల్పడితే వారిపై భారతీయ శిక్షాస్మృతి ఆయుధాల చట్టం క్రింద కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందన్నారు.

## ఆలయాల ప్రాంగణంలో రాజకీయ రాతలు

**- ఫోటోలకు నాయకుల ఫోజులు**

**- విమర్శిస్తున్న పోచమ్మ భక్తులు**

**జగిత్యాల** జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ - నల్ల పోచమ్మ ఆలయాల ప్రాంగణంలో గోడలన్నీ మంగళవారం రాజకీయ రాతలతో నిండిపోయాయి. వాటిని చూసిన భక్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వెంటనే అధికారులు, ఆలయ కమిటీ వారు స్పందించి బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆలయాల గోడలను, ఆలయ పరిసరాలను కూడా వదిలిపెట్టరా..? ఇంత నీచమైన రాజకీయం ఏమిటని భక్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు స్వయంగా వారే రంగులతో గోడ వ్రాతలు రాస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం, సోషల్ మీడియా స్టేటస్ లలో ఆ ఫోటోలను పోస్టులు చేయడం పలు విమర్శలకు దారి తీస్తోంది.

# భావితరాలకు ఎన్టీఆర్ ఆదర్శం..

**- నందమూరి తారకరామారావు ఫోటో ముద్రించడం అభినందనీయం**
**- మండల అధ్యక్షులు జి విజయ్ కుమార్ నాయుడు**
**- ఓజిలి తెదేపా మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి**
**- మండల ప్రధాన కార్యదర్శి దాసరి .నిరంజన్**
**- తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు**
**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) ఎన్టీఆర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని రామారావు అంటే నటనకు ప్రతిరూపం, నవరసాలకు ఒక అర్థం, ఒక గ్రంథాలయం, నవ శకానికి ఆరంభం, ఒక జాతికి ఆదర్శం, అగ్నికణం తెలుగు ప్రజల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయుడని చెప్ప ఎవరికీ దక్కని మహత్తర జన్మను నందమూరి తారకరామారావు పొందారని సినిమాల్లోనూ, రాజకీయాల్లోనూ ప్రయోగాలు చేశారని ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జి .విజయ్ కుమార్ నాయుడు,ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్యతెలిపారు. తెలుగుప్రజలు గర్వించేలా సినీ, రాజకీయ రంగాలలో ఒక అసాధారణ చరిత్రను నందమూరి తారక రామారావు సృష్టించారని

తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా వంద రూపాయలు కాయిన్ మీద అన్న నందమూరి తారక రామారావు ఫోటోను ముద్రిం చడం చాలా సంతోషదాయకమని వారు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా 100 రూపాయలు కాయిన్ మీద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మ శ్రీ స్వర్గీయ నంద మూరి తారక రామారావు బొమ్మ ముద్రించడం చాలా సంతోషదాయకం అని ఒక ప్రకట నలో తెలియజేశారు. ఈ మంచి నిర్ణయం తీసుకొన్న కేంద్ర ప్రభు త్వంలోని పెద్దలందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ నాణెం ఒక వైపున మూడు సింహాలతో పాటు అశోక్ చక్రం ఉంటుంది రెండవ వైపున నందమూరి తారకరామారావు చిత్రం ఉండడం సంతోషంగా ఉందన్నారు.నందమూరి తారక రామారావు ఆయన పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఎక్కడికి లేనివిధంగా దేశాలు ,రాష్ట్రాలు గర్వించేలా నందమూరి తారక రామారావు సంక్షేమ పాలన నడిచిందని ప్రతి పేదవాడు బాగుపడాలని సంకల్పంతో నందమూరి తారక రామారావు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలను అభివృద్ధికి కృషి చేశారన్నారు.ఎన్టీఆర్ జీవిత గమనాన్ని ఈ సందర్భంగా వారు మననం చేసుకున్నారు.అధికారం అన్నది అనుభవించడానికి కాదు, ప్రజలకు సేవ చేయడానికి అన్న మానవీయ సిద్ధాంతాన్ని తొలిసారిగా రాజకీయాల్లోకి, పాలనలోకి తెచ్చి ఆచరించి చూపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు.ఎన్టీఆర్ జీవితం అప్పుడప్పుడూ స్మరించుకునే చరిత్ర కాదని ప్రతిరోజూ చదవాల్సిన స్ఫూర్తి పాఠమని, భావితరాలకు ఆదర్శమని వారు కొనియాడారు. దశాబ్దాల చరిత్రలో ఎంతో మంది రాజకీయ పార్టీలు పెట్టినా, ఎన్నో ప్రయత్నాలు చేసినా ఇద్దరే మహానుభావులు చరిత్రలో నిలబడిపోయారని వారు ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని వారు స్పష్టం చేశారు.పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలు, క్రమశిక్షణతో కూడిన జీవితం, చిత్తశుద్ధితో కూడిన నిర్ణయాలు, తెలుగు భాషపై అభిమానం ఎన్టీఆర్‌ను తర్వాతి తరాలకు ఆదర్శంగా నిలిపాయన్నారు.పేదల పక్షపాతిగా అన్నగారిగా కోట్లాది తెలుగు జనహృదయాలలో ఆయనది చెరగని ముద్ర వేశారని నేడు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇంతటి రాజకీయచైతన్యంతో ఉన్నారంటే ఎన్టీఆర్ పాలనా సంస్కరణలే ప్రధాన కారణమన్నారు. పౌరాణిక పాత్రలను ప్రజల జీవితాల్లోకి తీసుకొచ్చారని తెలుగు ప్రజలు ఆయన్ను నిరంతరం



స్మరించుకుంటారని వివరించారు.నిండైన గొప్ప వ్యక్తిత్వం, నిలువెత్తు తెలుగుతనం ఎన్టీఆర్ కే సొంతమని ఎన్నో చారిత్రాత్మక, జానపద, సామాజిక చైతన్యం కలిగించిన సినిమాలలో నటించి ప్రజలకు సందేశాత్మక చిత్రాలను అందించిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడని తెలిపారు. నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగువారి పట్ల చూపిస్తున్న వివక్షపై ఎన్టీఆర్ చేసిన ఆత్మ గౌరవ పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు.తెలుగు వారి ఆత్మ గౌరవానికి, ప్రజాహిత పాలనకు నందమూరి తారక రామారావు ప్రతీకని ఆయన అన్నారు. తెలుగు తేజం, దేశం గర్వించే నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు.ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండానే ప్రజా జీవితంలోకి వచ్చినా.. రాష్ట్రాల స్వతంత్ర ప్రతిపత్తిని, సమాఖ్య వ్యవస్థ అవసరాన్ని నొక్కిచెప్పి తనదైన ఒక సైద్ధాంతిక పునాదిని ఎన్టీఆర్ ప్రతిపాదించారన్నారు. ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడైనా జాతీయ ప్రత్యామ్నాయం కోసం అహర్నిశలూ కృషి చేశారని కాషాయ వస్త్రాలను ధరించినా లౌకికవాదాన్ని బలంగా నమ్మారని తెలిపారు.ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో రాజకీయాల్లోకి వచ్చారని ఆయనను రాజకీయంగా విభేదించే వారు కూడా.తెలుగు జాతికి గుర్తింపును తీసుకొచ్చిన వ్యక్తిగా అభిమానిస్తారన్నారు. ఎన్టీఆర్ ఒక సునామీలాగా రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు.తెలుగు ఆత్మగౌరవ నినాదంతో వచ్చినా, జాతీయవాదిగా నిలబడ్డారని సంక్షేమ పథకాలకు మారుపేరుగా నిలిచినా, ప్రైవేటు రంగ ప్రాధాన్యాన్ని గుర్తించారని భూస్వామ్య నేపథ్యం నుంచి వచ్చినా, పాలనావ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చారన్నారు.

క్రమశిక్షణే పరమావధిగా, లక్ష్యసాధనే ధ్యేయంగా, సాహసమే ఊపిరిగా నందమూరి తారకరామారావు వెండితెర జీవితం ఆసాంతం అసాధారణ విజయాలతో కొనసాగిందన్నారు. ప్రజలే దేవుళ్లు. సమాజమే దేవాలయం' సిద్ధాంతంతో ప్రాంతీయ పార్టీని స్థాపించి తెలుగు జాతి ఆత్మగౌరవ పునరుద్ధరణకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని



ప్రశంసించారు.ప్రాంతీయ పార్టీ పెట్టిన తొమ్మిది నెలలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆ తారక రాముడిదేనని రాజకీయాన్ని వృత్తిగా కాకుండా లక్ష్యసాధనకు మార్గంగా పరిగణించి రాజకీయ పదవులను తృణప్రాయంగా ఎన్టీఆర్ చూశారని వారు కొనియాడారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని. మళ్లీ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వారు జోష్యంపలికారు.



## నవోదయలో సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) గత సంవత్సరం నవోదయ అర్హత పరీక్ష రాసి అర్హత సాధించిన విద్యార్థిని బి కౌశిక ను భద్రాద్రి జిల్లా రామవరం స్వర్ణభారతి పాఠశాల యాజమాన్యం అభినందించింది. బాలిక విభాగంలో ఉన్న ఒక్క సీటు కోసం సుమారు 4,000 మంది పరీక్ష రాసి పోటీ పడగా స్వర్ణభారతి ఉన్నత పాఠశాల విద్యార్థిని కౌశిక అర్హత సంపాదించడం అభినందనీయమని స్వర్ణభారతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్, కె.శైలజ హర్షం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె శైలజతో పాటుగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## పినపాక కాంగ్రెస్ టికెట్ ఎవరికి

**కష్టపడ్డ వాళ్లకి మొండి చెయ్యేనా?**
**మొదటినుంచి కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఇవ్వరా?**



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) పినపాక నియోజకవర్గంలో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన రేగా కాంతారావును 20వేల ఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్న పినపాక నియోజకవర్గ ప్రజలు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంత బలంగా ఉందో మెజార్టీ తోనే అర్థం అవుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే టీఆర్ఎస్ పార్టీకి బలమైన నాయకులు తుమ్మల, పువ్వాడ, నామ, పొంగులేటి, జలగం లు ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా నియోజకవర్గాలలో అభ్యర్థులను గెలిపించుకోలేకపోయారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు కి ప్రత్యర్థిగా పాయం వెంకటేశ్వర్లు గెలవడానికి టీఆర్ఎస్ బడా నాయకులు ఎంత కృషి చేసిన అది ఫలించలేదు. మణుగూరులో టీఆర్ఎస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీఎం కేసీఆర్ సహా, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొని టీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వర్లు గెలుపును ఆకాంక్షించారు. అయినా ఎలాంటి ఫలితం దక్కలేకపోయింది. గెలిసిన రేగా కాంతారావు నెల తిరగకముందే గెలిపించుకున్న ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను వదిలేసి టీఆర్ఎస్ పార్టీలోకి జంప్ అయ్యారు. ప్రభుత్వ విప్, జిల్లా అధ్యక్ష పదవులు దక్కించుకున్నాడు. రేగా కాంతారావు పార్టీ ఫిరాయించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని బయటికి వచ్చే పరిస్థితి లేదు అలాంటి సమయంలో భద్రాచలం నియోజకవర్గం నుంచి గెలిచిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష పదవిని అప్ప చెప్పింది. అప్పటినుంచి వీరయ్య తండ్రివలె కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉన్నారు. పొదెం వీరయ్య ధైర్యంతో పినపాక నియోజకవర్గం నుంచి కొంతమంది కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకుని బయటికి వచ్చారు. వారిని అధికార పార్టీ వాళ్లు అనేక ఇబ్బందులు పెట్టిన, కేసులు పెట్టిన ఎదుర్కొని నియోజకవర్గంలో కాంగ్రెస్ జండా ను ఎగరవేశారు. నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న వారు మాకు న్యాయం, గౌరవం దక్కుతుందా అనే ఆలోచనలో పడ్డారు. ఈ మధ్యకాలంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధిష్టానం తో ఒప్పందం కుదుర్చుకొని కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. మరి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు పాయం వెంకటేశ్వర్లుకు పినపాక సీటు ను ఇస్తారా లేక కాంగ్రెస్ పార్టీ కష్టం కాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఇస్తారా అనేది చూడాలి. పాయం కి సీటు వస్తే పాయం అనుచర్లకే ప్రథమ స్థానం పెత్తనం మొత్తం ఇస్తారని అనుచరులలో చర్చ నడుస్తోంది. మరి కొందరు ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు భజన చేసుకుంటూ రేగా కాంతారావుతో చట్టపట్టాలు వేసుకుని తిరుగుతూ కోవర్ట్ రాజకీయాలు చేస్తూ రాజకీయ సమీకరణాలు మారుతున్న సందర్భంలో మా ఉనికిని ఎక్కడ కోల్పోతామని మేమే సీనియర్ కాంగ్రెస్ నాయకులమని చలామణి అవుతున్నారు. పదేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ కోసం అధికార పార్టీ టీఆర్ఎస్ తో పోరాడి అనేక కేసులు నమోదు అయిన లెక్క చేయకుండా, డబ్బులు లేకపోయినా, అప్పులు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న పినపాక నియోజకవర్గంలో ఉన్న జిల్లా నాయకులకు, నియోజకవర్గ నాయకులకు మండల నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం ఇస్తారా లేదా అని కొంతమంది నాయకులు మండి పడుకున్నారు.

# నీతి, నిజాయితీకి నిదర్శనం పవన్ కల్యాణ్

**- పవన్ కళ్యాణ్ ను సీఎం చేసేంత వరకూ సైనికుల్లా పనిచేద్దాం**
**-నయీమ్ నిరంతర శ్రామికుడు**
**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి**

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) నీతి, నిజాయితీకి నిలువెత్తు రూపం జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి అన్నారు. మంగళవారం గూడూరు త్యాగరాజవీధిలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ నయీమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ సమాజంలో పలు రకాల మనస్తత్వం కలిగిన వ్యక్తులు ఉంటారన్నారు. కొంతమంది ఎదుటివారిని దోచుకోవడమే లక్ష్యంగా, మరికొంతమంది మనం బాగుండాలి మనతోపాటు సమాజం కూడా బాగుండాలని భావిస్తారన్నారు. మరికొంతమంది మనకు నష్టం వాటిల్లినా సమాజం బాగుండాలని తపించేవారు చాలా అరుదుగా ఉంటారని, అటువంటి మనస్తత్వం కలిగిన వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నారు. రోజుకు రెండు కోట్ల రూపాయలు సంపాదించుకునే అవకాశం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల ఉన్నతికి పవన్ కల్యాణ్ శ్రమిస్తున్నారని తెలిపారు. అటువంటి వ్యక్తిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గూడూరు ఎమ్మెల్యే ఉద్యోగం ఇప్పిస్తానని స్వయంగా తన వద్ద ఐదు లక్ష రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు. సర్వేపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ మాట్లాడుతూ తండ్రిని అడ్డం పెట్టుకుని లక్ష కోట్ల రూపాయలు దోచుకున్న వ్యక్తికి రాజ్యాధికారం ఇస్తే ఎలా ఉంటుందో నేడు ఈ రాష్ట్ర ప్రజలు గుర్తించారన్నారు. ఉద్యోగం కోసమైనా, విద్య, వైద్యం కోసమైనా ఇటు తెలంగాణ, అటు తమిళనాడుకు ఈ రాష్ట్ర యువత వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ లేకుండా పోయిందన్నారు. రోజానుద్దేశించి మాట్లాడుతూ డైమండ్ రాణి ఏం మాట్లాడుతుందో అర్థం కావడం లేదన్నారు. ఉదయం లేచినప్పటినుండి పవన్ కల్యాణ్ ను తిట్టడమే పనిగా పెట్టుకుందన్నారు. తిండి తిప్పలకే అల్లాడుతున్న డైమండ్ రాణికి అత్యంత ఖరీదైన 20 కార్లు, ఐదువేల కోట్ల రూపాయల ఆస్థికి ఎదిగిందని ఆరోపించారు. ఆంధ్రరాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారని సీఎం, మంత్రుల వైఖరికి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా పవన్ కల్యాణ్ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో సమస్యలు చాలా ఉన్నాయన్నారు. వాటిపై గళం విప్పాలన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ నయీమ్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ తనతో నేరుగా మాట్లాడారనే అక్కసుతో ఒక వ్యక్తి తనపై బురదచల్లేందుకు ప్రయత్నించాడన్నారు. వైసీపీ పనులు చేస్తున్నానని, ప్రభాస్ ఫ్యాన్స్ అని ప్రచారం చేశాడన్నారు. వాస్తవాలు తెలుసుకున్న రాష్ట్ర నాయకులు నన్ను చేరదీశారన్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం



చేయడం,పవన్ కల్యాణ్ ను సీఎం చేసుకోవడమే లక్ష్యమన్నారు. సెప్టెంబర్ 2వ తేదీన గూడూరు సయ్యద్ హాషిం హుస్సేని ఔలియా వారి దర్గా నుండి కసుమూరు మస్తాన్ బాబా దర్గా వరకూ పవన్ కళ్యాణ్ 2024లో సీఎం కావాలని కోలుతూ 200మంది జన సైనికులతో పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రను మెగా ఫ్యామిలీ అభిమానులు, జనసేన నాయకులు, అభిమానులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 30 మంది పోటుపాలెం, పురిటిపాలెం గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు రాష్ట్ర నాయకుల సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆకేపాటి సుభాషిణి చేతులమీదుగా జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా మీడియా ప్రతినిధి, మెగా ఫ్యామిలీ ఇన్ చార్జ్ కృష్ణారెడ్డి, శివ, హసన్, ప్రసన్న, దినేష్ రెడ్డి, కల్యాణ్, సునీల్, సమీర్, జావేద్, ఘణేష్, వెంకీ, శరత్ పాల్గొన్నారు.

## కుషాయిగూడ నాయి బ్రాహ్మణ సంగం నూతన కమిటీ అధ్యక్షుడు వినోద్



చర్లపల్లి(ప్రశ్న న్యూస్) కుషాయిగూడ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వినోద్ ను మారుతీనగర్ కాలనీ అధ్యక్షుడు ధీరావత్ శ్రీనివాస్ శాలువాకప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రెడ్డి నాయక్, సెక్రటరీ నవీన్ బాబు,కోశాధికారి గుగులోత్ నర్సింహ,జాయింట్ సెక్రటరీ వీరన్న నాయక్,గోవింద్ రావు, రమేష్ వంశరాజ్,శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు సంచులతో దిగుతున్నారు

- మిడతల దండులా పడుతున్నారు
- ప్రశ్నించే గొంతును చట్టసభలోకి రాకుండా యత్నం
- ములుగు మ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు



ములుగు: నన్ను ఓడిస్తామని డబ్బు సంచులతో దిగుతున్నారని అంటూ ములుగ ఎమ్మెల్యే సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాసేవకు– డబ్బు సంచులకు మధ్య యుద్ధం మొదలైందన్నారు. తాను ఎక్కడా భూకబ్జాలకు పాల్పడలేదని, అక్రమ కేసులు పెట్టించలేదని ఎవరిని ఇబ్బంది పెట్టలేదని అన్నారు. తనను ఓడించాలని బీఆర్ఎస్ నేతలు మిడతల దండులాగా వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మంత్రులకు పక్క నియోజకవర్గాల మీద ఉన్న ప్రేమ తమ నియోజకవర్గాల మీద ఉండటం లేదన్నారు. ప్రశ్నించే గొంతును చట్టసభలోకి రాకుండా అడ్డుకోవడానికి భారీ కుట్రకు తెరలేపుతున్నారని విమర్శించారు. కష్టం ఎక్కడున్నా సీతక్క అక్కడ ఉంటుందన్నారు. ప్రజల్లో తనకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టార్గెట్ చేస్తున్నారన్నారు. సీతక్క బాగా పనిచేస్తుందని అసెంబ్లీలో పొగుడుతున్నారని.. ఇక్కడికొచ్చి ఓడిస్తామంటున్నారని అన్నారు. ఏం తప్పు చేశానని తనను టార్గెట్ చేస్తున్నారని.. ప్రజల మధ్యనే ఉండడం తాను చేస్తున్న తప్పా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకులంతా దండయాత్రలు చేసి ములుగులో భయాందోళనకు గురిచేస్తున్నారంటూ సీతక్క విరుచుకుపడ్డారు. ప్రశ్నించే గొంతు నొక్కడానికే బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతక్క బాగా పని చేస్తుందని అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలే పొగుడుతున్నారని.. కానీ, ఇక్కడికి వచ్చి ఓడించమంటున్నారని అన్నారు. ప్రజల్లో తనకు వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక తనను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. ప్రజలే తన కుటుంబం అని, నియోజకవర్గ ప్రజలే తనను ఆశీర్వదిస్తారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులంతా దండయాత్రలు చేసి ములుగును భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నారు.

### పార్టీ మారడమా? లేదా? అనేది
## కాలమే నిర్ణయిస్తుంది

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య

- ఇప్పటికీ కేసీఆర్‌పై నమ్మకం ఉందని, టికెట్ తనకే వస్తుందని ధీమా
- ఎమ్మెల్సీ, ఎంపీ సీట్లు ఇస్తామని అంటున్నారని వెల్లడి
- తాను ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉండాలని అనుకుంటున్నానని వ్యాఖ్య



**స్టేషన్ ఘన్‌పూర్** (ప్రశ్న న్యూస్) : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న ఎమ్మెల్యే రాజయ్య.. పార్టీ మార్పు విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారడమా? లేదా? అనేది కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. అయితే ఇప్పటికీ కేసీఆర్‌పై నమ్మకం ఉందని, టికెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారుతనకు టికెట్ రాకున్నా మాదిగ జాతి తనతోనే ఉందని చెప్పారు. తన రాజకీయ జీవితం ఎమ్మార్పీఎస్ నుంచి మొదలైందని అన్నారు. తాను ఇబ్బందుల్లో ఉన్న ప్రతిసారి మాదిగ జాతి ధైర్యాన్ని ఇచ్చిందని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో మాదిగల పాత్ర కీలకమని చెప్పారు. మాదిగల అస్థిత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత కేసీఆర్‌ది అని అన్నారు. ఎమ్మెల్సీ, ఎంపీ సీట్లు ఇస్తామని అంటున్నారని, కానీ తాను ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉండాలని అనుకుంటున్నానని రాజయ్య తెలిపారు. ఒకవేళ టికెట్ రాకుంటే ఏం చేయాలనేది కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. తనకు టికెట్ రాకపోవడంపై మాదిగలు ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడికక్కడ సమావేశాలు పెట్టి మద్దతు తెలుపుతున్నారని వివరించారు.

# తండ్రి శవాన్ని
# ఎక్కడో ఓ చోట పడేయమంది

## ఆ కూతురు మహాతల్లి

(అనంచిన్ని వెంకటేశ్వరరావు,
పరిశోధన పాత్రికేయులు, 9440000009)





భర్తల్ని ప్రియుళ్లతో కలిసి చంపించిన భార్యలు పెళ్లాలను తగలేసిన మొగుళ్లు పిల్లలకు విషం పెట్టిన తండ్రిబతికి ఉండగానే తల్లిదండ్రులను కాటిలో వదిలేసిన కొడుకులు చివరకు జన్మనిచ్చిన తల్లులను సైతం చంపేసే కొడుకులు ఎన్నెన్నో చూస్తున్నాం, చదువుతున్నాం, వింటున్నాం అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకంఅని నిర్లిప్తంగా ఓ పాట పాడుకుని మరిచిపోతున్నాం తాజాగా ఈ వార్త కలచివేసిందిచిన్నప్పుడు పిల్లల్ని ఎత్తుకున్నప్పుడు సుస్సు పోస్తే, గుండెల మీద తంతుంట ప్రేమగా మళ్లీ మళ్లీ తన్నించుకుంటాడు తండ్రి స్థోమత మేరకు పెంచుతాడు, చదివిస్తాడు, పెళ్లిచేస్తాడు మనుమలు, మనుమరాళ్లను కూడా అమితంగా ప్రేమిస్తాడు ఐనా సరే, ముసలితనంలో ఆ బిడ్డలే ఈడ్చి తంతే..? ఓసారి ఈ కథ కూడా చదవండి కర్ణాటక రాష్ట్రంలోని బెళగావి జిలా అది చిక్కోడి ప్రాంతం పూణెకు చెందిన మూల్‌చంద్ శర్మ అనే రిటైర్డు బ్యాంకు ఉద్యోగి ఇటీవల పక్షవాతం బారిన పడ్డాడు ఆయనను ఎవరో ఓ వ్యక్తి ఆసుపత్రిలో చేర్పించాడు చికిత్స తర్వాత, ఆ ఆసుపత్రికి సమీపంలోని శవనేరి అనే లాడ్జిలో ఉంచాడు కానీ వ్యాధి ఏమిటో గానీ తిరగబెట్టింది మరింత అస్వస్థతకు గురయ్యాడు లాడ్జి మేనేజర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడుఅప్పటికి మూల్‌చంద్ మాట్లాడే స్థితిలోనే ఉన్నాడుపోలీసులు వచ్చి అడిగితే నా కొడుకు ఆఫ్రికాలో, బిడ్డ కెనడాలో ఉంటారని చెప్పి వాళ్ల నంబర్లు ఇచ్చాడుతను కన్నుమూస్తే తన పిల్లల్లో ఎవరో ఒకరు వస్తారనీ, తనను పైలోకాలకు సాగనంపుతారని ఆశపడ్డాడు తను మానసికంగా ఎలాంటి సమస్యల్లో ఉన్నాడో ఏమో గానీ ఇక కోలుకోలేదు శనివారం కన్నుమశాడు భార్య ఏమైంది..? పిల్లలకూ ఆయనకూ నడుమ ఇష్యూస్ ఏమొచ్చాయి..? ఈ వివరాలు ఎవరికీ తెలియవు, చెప్పేవాళ్లు కూడా ఎవరూ లేరుపలుసార్లు ప్రయత్నిస్తే బిడ్డ ఫోన్‌కు దొరికింది తండ్రి పేరు చెప్పి, ఫోటో వాట్సపులో పంపించి మరీ ఆయన ఆమె తండ్రేనని కన్‌ఫరమ్ చేసుకున్నారు విషయం ఏమిటో చెప్పారు ఆమె ఒక్కసారిగా సీరియస్ అయిపోయింది "ఎవడు తీసుకెళ్లమన్నాడు హాస్పిటల్‌కు..? మీరే వీలైతే తగులబెట్టండి, లేదంటే ఎక్కడైనా పడేయండి' అంటూ విసురుగా ఫోన్ పెట్టేసింది కలికాలం కూతుళ్లు కదా అప్పటిదాకా "కొడుకులు కానకపోయినా (పట్టించుకోకపోయినా) బిడ్డలైనా తల్లితండ్రుల కోసం ఏడుస్తారు (బాగోగులు పట్టించుకుంటారు) అని వినడమే తెలిసిన పోలీసులు సైతం ఆమె మాటల్ని విని షాక్‌కు గురయ్యారు తరువాత పోలీసులు ఏం చేశారనేనా మీ కుతూహలం..? చేయదగింది ఏముంది..? వాళ్లూ మనుసులే కదా ఎక్కడో ఏదో తడి తగిలిందివాళ్లే ముందుకొచ్చారు ఆదివారం రాత్రి వాళ్లే సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు అవును, అనాథప్రేత దహనం వంటిదే ఇది కదా లిబితమ వృత్తిలో తగిలే పాపాల్లో కొన్నయినా ఈ పుణ్య కార్యంతో తుడుచుకుని పోయి ఉంటాయిబిలి ఉండొచ్చు, తల్లీదండ్రులకూ బిడ్డలకు నడుమ ఇష్యూస్ రావని కాదు, వీళ్లకూ ఉండొచ్చు కానీ మరీ"తగలేయండి, లేదంటే ఎక్కడో పడేయండి" అనేంత కాఠిన్యమా..? ఏమో ఆమెకూ పిల్లలు ఉండే ఉంటారుగా కథ రిపీట్ కాదని ఏమీ లేదు కదా

# కేసీఆర్‌పై తిరగబడ్డ మరో ఎమ్మెల్యే

- ప్రజలకు సేవ చేస్తే ఇదేనా మీరు నాకు ఇచ్చే బహుమానం: బేతి సుభాష్ రెడ్డి
- పార్టీ జెండా మోసిన వారికి టికెట్లు ఇవ్వరా.?
- భూ కబ్జాలు రౌడీయిజం చేస్తేనే ఎమ్మెల్యే టికెట్లు ఇస్తారా.?
- ఆందోళన చేయాలంటే నాకేమీ కొత్త కాదు
- అధిష్టానం ఎందుకు నాపై ఇంత కక్ష కట్టింది
- ఉద్యమ నాయకులను పట్టించుకోరా.?



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు వ్యతిరేకంగా మాట్లాడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది మొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నేడు బేతి సుభాష్ రెడ్డి, రేపు ఎవరో ఒకరు మాట్లాడడం కాయంగా మారుతుంది. ఇది కేవలం పదవులు అనుభవిస్తూన్న వారు మాత్రమే మాట్లాడుతున్నారు మరి సెకండ్ క్యాడర్ నాయకులకు టికెట్లు ఇప్పటివరకు రాకుండా కేవలం ఉద్యమ నాయకులుగా మిగిలిపోయి, ఎలాంటి చేయూత అందని అమరవీరుల కుటుంబాల సభ్యులు మాట్లాడడం ప్రారంభిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో, తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి పార్టీకి అంకిత భావంతో పనిచేసుకుంటూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తే తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపును శిరసావహించి ఉద్యమాల్లో పాల్గొని ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను రెపరెపలాడించిన మాలాంటి ఉద్యమకారులకు టికెట్ల విషయంలో నమ్మించి గొంతు కోశారని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాలాంటి వాళ్లకు పార్టీలో టికెట్ ఇవ్వలేదంటే పార్టీకి చేసిన అన్యాయం ఏమిటని ప్రశ్నించారు. జెండా మోయని నాయకునికి ఎమ్మెల్యే టికెట్ ఎలా ఇస్తారని ఇప్పుడైనా పార్టీ కార్యక్రమాలో పాలుపంచుకున్నారా.? బి ఆర్ ఎల్ అనే ట్రస్టు ద్వారా మాత్రమే ప్రజలకు సేవ చేశాడు తప్ప బిఆర్ఎస్ పార్టీ పేరు పైన సేవ చేశాడా.? అని ప్రశ్నించాడు. బి ఆర్ ఎల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఫోటో వేసుకొని తనకు తాను ప్రచారం చేసుకున్నాడు తప్ప ఎప్పుడైనా పార్టీ జెండా మోసి పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్నాడా అని ప్రశ్నించారు. పార్టీ టికెట్ నిరాకరించడంతో పార్టీలకతీతంగా నాయకులు ప్రజలు నాకు సంఘీభావం తెలిపారు. నేను పార్టీకి చేసిన ద్రోహం ఏమిటని నాలాంటి ఉద్యమకారుడికి కేసిఆర్ టికెట్ ఎందుకు నిరాకరించారో తెలపాలని సుభాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి జైలుకు వెళ్లిన రోజులు కూడా ఉన్నాయని కొంతమంది నాయకులు పార్టీలో చేరాక భూదందాలు, కబ్జాలు, గుండా గిరి చేసి అక్రమంగా డబ్బులు సంపాదించే వారికి టికెట్ ఇస్తారా.? నాలాంటి ఉద్యమకారుడు పార్టీలో చేరాక ఎక్కడైనా తప్పు చేశానా.? పార్టీ కోసం ఎంతో త్యాగం చేసి చివరికి నా ఆస్తులను కూడా అమ్ముకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ లో కార్యకర్తలు నాయకులు లేని సమయంలో పార్టీని కాపాడుకుంటూ ఈరోజు వేల సంఖ్యలో కార్యకర్తలని తయారు చేశానని పార్టీకి అంకితభావంతో పని చేస్తే నమ్మించి గొంతు కోస్తారా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కెసిఆర్ మరలా ఆలోచించి ఉప్పల్ నియోజకవర్గం టికెట్ విషయంలో ఆలోచించాలని లేనియెడల నా కార్యాచరణ ప్రకటించి కార్యకర్తల నాయకుల ఆలోచనతో నా భవిష్యత్తు నిర్ణయం ప్రకటిస్తానని సుభాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, హబ్సిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ భేతి సప్న రెడ్డి, వివిధ డివిజన్ ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటి దీపం "ఆర్టీసీ రథచక్రాల"
# శాపానికి ఆవిరైపోయింది

- ఏమైంది ఈ నగరానికి మహిళాల పాలిట యమ పాశాలుగా మారిన ఆర్టీసీ బస్సులు.
- ఈ నగరం తల్లిలా ప్రాణాలకు శాపంగా మారాయా.
- నగరంలో రోజుకో మహిళా రోడ్డు ప్రమాదంలో మృతి.



**కంటోన్మెంట్** (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ మహానగరానికి ఓ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.అదే విధంగా జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న జంటనగరాల్లో నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు చోటుచేసు కుంటు న్నాయి . జరుగుతున్నప్రమాదాలపై పాలకులు,అధికారులు నిర్లక్ష్యమే కారణమని అంటున్నారు మేధావులు.మొన్న రాం కోఠి ప్రాంతం లో పారిశుద్ధ్య కార్మికురాలు సునీత పాలిట మెడికల్ కాలేజీ బస్సు అతి వేగంగా వచ్చి తన ప్రాణాలను కబలించిన విషయం విదిత మే.నిన్న ప్రగతి భవన్ కి కూత వేటు దూరంలో పంజాగుట్ట చౌరస్తాలో రోడ్డు ప్రమాదంలో బోరబండకు చెందిన రమ్య పంజాగుట్ట చౌరస్తాలో దిగి ఆమె ఎర్రమంజిల్ వైపు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండ గా అదే సమయంలో జగద్గిరిగు ట్ట నుంచి మెహిదిపట్నం వెళ్తు న్న ఆర్టీసీ బస్సు ఏపి 25జెడ్ 3493 రమ్య ను "ఢీ" కొట్టడం తో అక్కడిక్కడే ప్రాణాలుకోల్పోయారు.సంఘటన స్థలంలో మృతురాలి శరీరం నుంచి తీవ్ర రక్తస్రావం , ఆర్టీసీ బస్సు చక్రాల కింద నలిగిన దేహం నుంచి మాంసం ముద్దలు బయటపడ డంతో సాటి ప్రయాణికులుషాక్ అయ్యారు.ఇలా రోజుకో చోట నిరుపేద కుటుంబానికి చెందిన మహిళలు వాహనం నడిపే డ్రైవర్ల చేతిలో బలి అవుతు న్నారు.అభం శుభం తెలియని రమ్య ఈరోజు తన ప్రాణాలు ఆర్టీసీ రథచక్రాలు కింద నలిగి పోతాయని ఊహించలేక పోవచ్చు .రమ్యకి ఇద్దరు కూతుళ్లు ,ఓ ఎనిమిది ఏళ్ళ కొడుకు, భర్తీ కి ఈమధ్యే ఆరోగ్యం సహకరిం చకపోవడంతో , కుటుంబభారం తనపై వేసుకొని పంజాగుట్టఎర్రమంజిలో ని ఓ ప్రైవేట్ కంపెనీ లో హౌస్ కీపింగ్ ఉద్యోగం చేస్తూ కుటుంబ పెద్దగా నిలి చింది.రోడ్డు ప్రమాదంలో రమ్య ప్రాణాలు కోల్పోయిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యు లు ఏడుస్తూ శోకసంద్రంలో మునిగిపోయారు.మృతురాలి భర్త అనారోగ్యంతో ఇంటివద్దేఉండడం కుటుంబ పోషణకు పనికి వెళ్లి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయింది అని బందు వులు రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ప్రభుత్వం ఈనిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, లేని పక్షంలో ఆ కుటుంబం రోడ్డున పడుతుందన్నారు.ఇలా రోజుకో చోట నగరంలో రోడ్డు ప్రమాదాలకు బలి అవుతున్న నగర్మహి ళలు కోకొల్లలు.ఓ నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని దిక్కు లేని పరిస్థి తుల్లో పారేసింది.ఈ సంఘటన చూసిన తోటి ప్రయాణికులు గుండెలు పగిలేలా ఆవేదనతో కన్నీరుమున్నీరయ్యారు.ఇప్పటికైనా పాలకులు, సంబంధిత శాఖ అధికారులు మేలుకొని ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని నగరప్రజలు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588